


## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రతి జిల్లాలో సమన్వయంతో రోడ్డు సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలి**


**రోడ్డు నిబంధనలపై విద్యార్థులు, డ్రైవర్లకు విస్తృత అవగాహన కల్పించాలి**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

2లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 21, డిసెంబర్ 2025
16 పేజీలు






# సంఘాల ఎన్నికలకు.. సమాయత్తం

**డిసీసీబి, పిఎసిఎస్ పాలకవర్గాల రద్దు**

**పర్సన్ ఇన్చార్జిల నియామకం**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 114 పిఎసిఎస్ లు**

**డిసీసీబి పర్సన్ ఇన్చార్జిలుగా కలెక్టర్లు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

ఇక మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు ఆలస్యం కానున్న నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు, డిసిసిబి లకు ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సమాయత్తమవుతుంది. ఈ క్రమంలోనే డిసిసిబి, పిఎసిఎస్ పాలకవర్గాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. ఈనెల 22న కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ఎంపీటీసీలు, జడ్పిటిసిలకు ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడినట్లే. బీసీల 42 శాతం రిజర్వేషన్ల సమస్య కోర్టులో ఉంది. కోర్టు తీర్పు తర్వాతే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ క్రమంలో కొంత ఆలస్యం జరగనుంది. ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రప్పించుకునేందుకు ప్రభుత్వము చర్యలు

2 లో..



# ఘోర ప్రమాదం

**ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి నవ దంపతులు మృతి**

**మృతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తింపు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తురైలు నుంచి జారిపడి నవదంపతులు మృతితెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. వంగపల్లి–ఆలేరు రైల్వే మార్గంలో గురువారం అర్ధరాత్రి మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి నవదంపతులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు.స్థానికుల కథనం ప్రకారం, వంగపల్లి రైల్వే స్టేషన్ దాటిన అనంతరం రైలు ప్రయాణిస్తున్న సమయంలో డోర్ వద్ద నిలబడి ఉన్న దంపతులు సమతుల్యత



14వ పేజీలో..




2 లో..

# సేవ చేయండి...... చరిత్రలో నిలవండి

**మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి**

**సర్పంచులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి సర్పంచులు సేవకు అంకితం అవ్వాలి**

**నూతన సర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించిన మంత్రి**

హుజూర్నగర్ (గరిడేపల్లి), డిసెంబర్ 20, ప్రభాతవార్త : నూతనంగా సర్పంచులుగా విజయం సాధించిన అందరూ గ్రామాల్లో సేవకు అంకితం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజూర్నగర్ కౌండిన్య ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ బలపరచగా ఎన్నికైన నూతన సర్పంచులకు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బులు పంపిణీ

## ఈ సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2వ పేజీలో..

## సంఘాల ఎన్నికలకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

పర్సన్ ఇన్చార్జిలుగా సంఘాల్లో పనిచేస్తున్న సీఈవోలు డిసిసిబి లకు జిల్లా కలెక్టర్లను పర్సన్ ఇన్చార్జిగా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2020 ఫిబ్రవరిలో డిసిసిబి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. 2024 ఫిబ్రవరిలో పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. కానీ ప్రభుత్వం మాత్రం పదవీ కాలాన్ని పొడిగించండి. రెండు పర్యాయాలు పదవీ కాలాన్ని పొడిగించి చివరకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. ఆరు మాసాలు ఒకసారి మరో ఆరు మాసాలు మరోసారి రెండు పర్యాయాలు పదవీ కాలాన్ని ప్రభుత్వము పెంచుతూ వచ్చింది. ఈనెల 19న పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అమల్లోకి వచ్చింది. సూర్యాపేట జిల్లాలో 47 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు 61 మంది డైరెక్టర్లు ఉన్నారు, నల్లగొండ జిల్లాలో 46 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు 598 మంది డైరెక్టర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు 273 మంది డైరెక్టర్లు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 114 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉండగా మూడు డీసీసీబీలు ఉన్నాయి. సహకార సంఘాల రద్దుకు సంబంధించి జీవో నెంబర్ 597 ను ప్రభుత్వము విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార రుణ సంఘాలు పెద్ద పరిమాణ సహకార సంఘాలు రైతు సేవ సహకార సంఘాలకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి. పర్సన్ ఇన్చార్జీలు ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు ఏర్పడేంతవరకు కొనసాగనున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ పూర్తయిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సహకార సంఘాల కమిషనర్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్న రైతులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంటుంది. ప్రతి జిల్లాలో తక్కువ సంఖ్యలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉంటాయి. జిల్లాకు ఒక డిసిసిబి ఉంటుంది. సంఘాలు తక్కువగా ఉండడంతో ప్రభుత్వం కూడా వెంటనే ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించిన తర్వాత కోర్టు తీర్పు ప్రకారం మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు ప్రభుత్వము నిర్వహించే యోచనలో ఉంది. మున్సిపాలిటీలు ఎన్నికలు కూడా నిర్వహించాల్సి ఉంటుంది.

## సేవ చేయండి.. చరిత్రలో నిలవండి

(మొదటి పేజీ తరువాయి..)

జరగటం చాలా బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన అనంతరం గ్రామాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన విషయం అందరికీ తెలిసిందేనని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మరికొన్ని మంజూరు చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి సర్పంచ్ గ్రామంలోని అర్హులైన 25 నుంచి 30 మంది లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి అందించాలని కోరారు. వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల్లో నిస్వార్థమైన ప్రజాసేవను అందించిన సర్పంచులు చరిత్రలో నిలిచిపోతారని అలాంటి సమాజ సేవకు సర్పంచులు అంకితం అవ్వాలని ఆయన కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. హుజూర్నగర్ పట్టణంతో పాటు ఏడు మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గరేపల్లి మండలం గడ్డిపల్లి మార్కుల ప్రాంతమైనప్పటికీ అక్కడ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి మండల కేంద్రాల నుంచి అన్ని గ్రామాలకు వెళ్లే రహదారులను నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని చిత్తశుద్ధితో చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, సామల శివారెడ్డి,మాజీ ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పైడిమర్రి రంగనాథ్, కొనతం చిన్న వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జెడ్పిటిసి మోతిలాల్ తోపాటు అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నియంత్రించడమే లక్ష్యంగా జనవరి మాసంలో నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై సచివాలయంలో చీఫ్ సెక్రెటరీ కే. రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తిలతో కలిసి జిల్లా కలెక్టర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం తెలంగాణలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా 7,949 మంది మృతి చెందారని, వీటికి ప్రధాన కారణాలు రోడ్డు నిబంధనల ఉల్లంఘన, రాష్ డ్రైవింగ్, డ్రైవర్ నిరక్ష్యమేనని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్డు నిబంధనల అమలులో కఠినంగా వ్యవహరించడంతో పాటు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఏర్పాటైన రోడ్ సేఫ్టీ కమిటీలు ఈ నెలాఖరులోపు సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీల్లో రవాణా శాఖ, ఆర్టీసీ, విద్యా శాఖ, పోలీస్, ట్రాఫిక్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత వాలంటీర్ బృందాలు ఏర్పాటు చేసి,



గ్రామాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉత్తమంగా పనిచేసిన వాలంటీర్లను జనవరి 26న ప్రశంసాపత్రాలతో సత్కరిస్తామన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం అన్ని జిల్లాల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూనిసెఫ్ సహకారంతో ట్రాఫిక్ అవగాహన పాఠ్యాంశాలను విద్యార్థుల సిలబస్‌లో చేర్చనున్నట్లు తెలిపారు. కొత్తగా వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందేవారికి రోడ్డు నిబంధనలపై తప్పనిసరిగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగిస్తామని వెల్లడించారు. ప్రమాదాలు ఎక్కువగా జాతీయ రహదారులపై జరుగుతున్న నేపథ్యంలో రాత్రి వేళ వాహనాల పార్కింగ్, బ్రేక్‌డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ పథకం ద్వారా ఏడు రోజుల్లో రూ.1.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన వారిని ప్రోత్సహించేందుకు రహవీర్ గుడ్ సమారిటన్ స్కీమ్ ద్వారా రూ.25 వేల నగదు పురస్కారం అందించే పథకాన్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025, 2026 సందర్భంగా హెల్మెట్ బైక్ ర్యాలీలు, వాక్‌థాన్‌లు, రంగోలి పోటీలు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లో వ్యాస, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు, ఎన్సీసీ బృందాల ద్వారా అవగాహన, ఆడియోవిజువల్ ప్రచారం, సినిమా థియేటర్లలో స్లైడ్‌లు, హోర్డింగ్‌లు, ఆర్టీసీ బస్సులు, బస్టాండ్లలో ప్రచారం వంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అధిక ప్రమాదకర కారిడార్లు, బ్లాక్ స్పాట్లను గుర్తించి తొలగించడంతో పాటు అవసరమైన చోట్ల రోడ్డు సంకేతాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఆర్టీఏ సభ్యులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొనేలా సమన్వయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రెటరీ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ, కింది స్థాయి నుంచి రాజధాని వరకు విస్తృత అవగాహన కల్పించినప్పుడే రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించవచ్చన్నారు. ఓవర్‌లోడింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఈ సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త, ప్రతినిధి డిసెంబర్ 20

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం (22.12.2025) నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు .అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

### అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ

### మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు

### రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

రాత్రివేళలో పెరు గుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా!!ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిరక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ !! డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని అదేశించారు

# ఆ ఊరిలో విషాదం..ఒకే కుటుంబంలో ఇద్దరు.. మరొకరు మృతి

## భయాందోళనలో గ్రామస్తులు,

రాజాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త : రాజాపేట మండలం నెమిల గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే మొత్కుపల్లి బాలకిషన్ (33) పచ్చకామెర్లతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య ఇటీవల వార్డు మెంబర్ గా గెలవడంతో ఆ ఎన్నికల బిజీలో అనారోగ్య సమస్యను తీవ్రంగా పట్టించుకోకపోవడంతో మృత్యువు ఒడిలోకి చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి



ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుని అంత్యక్రియలు కాకముందే మృతుని తండ్రి మొత్కుపల్లి ఐలయ్య (60) కండ్ల ముందే కన్న కొడుకు మృతి తట్టుకోలేక గుండెపోటుతో రాత్రి మృతి చెందాడు. ఇలా ఉండగా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పోతర్ల లక్ష్మి నరసయ్య(60) తన వ్యవసాయ భావి వద్దకు శుక్రవారం సాయంత్రం వెళ్లి తిరిగి రాకపోవడంతో పక్క భావి వాళ్ళు వెళ్లి చూడగా అక్కడే మృతి చెంది ఉన్నాడు. గ్రామంలో ముగ్గురు అంత్యక్రియలు శనివారం ఒకే రోజు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆప్తుల మధ్య అశ్రునయనాలతో జరిగాయి . ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గ్రామానికి ఏమైనది? ఇలా ఒకేసారి ముగ్గురు మృత్యువు ఒడిలోకి వెళ్లడం తో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# లాకప్ డెత్ ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై నే

**బడుగు బిడ్డ కనుకనే సిఐని సస్పెండ్ చేశారు..**

**కేసు నీరుగారిచేందుకు కొనసాగుతున్న కుట్ర.**

**మందకృష్ణ మాదిగ..**

...... కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారుల అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు ఎస్సై బలమైన సామాజిక వర్గం కావడం వల్లనే కేవలం ఎస్ పి ఆఫీస్ కు అటాచ్ చేసి, బీసీ అయిన రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని విమర్శించారు. రాజేష్ కేసులో తాము కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్నా చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్సార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా ఆధిపత్య



కులానికి చెందిన వ్యక్తితో పోస్టుమార్టం ఎందుకు చేశారని ప్రశ్నించారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై వెళ్లి పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారో, పోస్టుమార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణానికి చెందిన వీడియో గ్రాఫర్ తో ఎందుకు వీడియో తీయించారని ప్రశ్నించారు. ఆదిపత్య సామాజిక వర్గం కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్య కేసులో అధికార పార్టీ నేతలు పెదవి విప్పకపోవటం దురదృష్టకరమన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే ఎందుకుమౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. వారు రేపు మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు ఎలాఅడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లాకప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు. లేనివక్షంలో తాము ఇప్పటి వరకు శాంతియుతంగా నిరసన తెలిపామని, ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి...

కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్‌లో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం బాలాజీ నగర్‌కు చెందిన భూక్యా రామకృష్ణ ప్రసాద్ (తాది) తన పొలంలో



పనులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ తీగ తగిలింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడేకుప్పకూలిపోయాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రామకృష్ణ ప్రసాద్ అకాల మరణం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.

## కోదాడ రూరల్ సిఐ సస్పెండ్...

**దళిత యువకుడి లాకప్ డెత్ ఆరోపణపై చర్యలు.**

కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త: 2022లో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ గోల్మాల్ వ్యవహారానికి సంబంధించి పట్టణానికి చెందిన కర్ల రాజేష్ అనే దళిత యువకుడిని నవంబర్ 4వ తేదీన అదుపులోకి తీసుకొని నాలుగు రోజులు అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి హుజూర్నగర్ సబ్



జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న క్రమంలో నవంబర్ 10వ తేదీన సదరు యువకుడు మృతి చెందడంతో పోలీసుల వైఖరితోనే రాజేష్ మృతి చెందాడని మృతుని బంధువులు కుటుంబ సభ్యులు ఆరోపణలు చేశారు. కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రెండు పర్యాయాలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విశారదన్ మహారాజ్ ఒక రోజు మొత్తం గాంధీనగర్లో సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని దీక్ష నిర్వహించారు. మృతుని కుటుంబ సభ్యులు రాష్ట్ర రాజధానికి వెళ్లి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డీజీపీని సైతం కోరారు. ఈ క్రమంలో సంఘటనకు బాధ్యులంటూ మృతుని కుటుంబ సభ్యులు బంధువులు తో ఆరోపణలు ఎదుర్కొంటున్న కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం ను సస్పెండ్, చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ని జిల్లా ఎస్పీ కార్యానికి అటాచ్ చేస్తూ శనివారం జిల్లా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది.

## శ్యామల శేఖర్ ను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్

కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త, కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొందిన ముక్కామల శ్యామల శేఖర్ ని వార్డు సభ్యులని శనివారం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు.



వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, సుంకరబోయిన నరసింహ, చెరుకు యాదగిరి, ఏనుగు సైదులు, ఏకుల సైదులు, ఐతగోని గన్మెన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి ని కలిసిన నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

ఎల్లారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఇక్కడికి నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో విజయం సాధించిన సర్పంచులు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాసనసభ్యులు వేముల వీరేశం,రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల ఆశీస్సులతో అత్యధిక సంఖ్యలో పార్టీ అభ్యర్థులు గెలుపొందినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలు పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,నూతన సర్పంచులు,వార్డు సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవం



కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త,

కట్టంగూర్ హైస్కూల్లో పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం అలాగే విద్యార్థుల పౌష్టికాహార మహోత్సవ ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. మండల విద్యాధికారి అంబటి అంజయ్య పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్ ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దోరేపల్లి పద్మావతి ప్రారంభించారు. అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులలో పౌష్టికాహార అవగాహనను పెంపొందించాలని కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జంక్ ఫుడ్ తినడం వల్ల విద్యార్థులలో ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయో ఆ సమస్యలను తెలుసుకొనేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదచేస్తుం దని మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే విద్యార్థులు శారీరకంగా మానసి కంగా ఎదుగుతారని తెలిపారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా విచ్చేసి తమ విద్యాపరంగా తమ విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవా లని, ఏమన్నా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్.ఎ. గఫూర్, చిన్ని శ్రీనివాస్, పంతంగి విఠల్ కుమార్, తేజస్విని, జయమ్మ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి కి ప్రత్యేక పూజలు

మునగాల , డిసెంబర్ 20, ప్రభాతవార్త



: మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో శ్రీ గోదాదేవి కి అమ్మవారికి గోదావరి ధనుర్మాసం సందర్భంగా జరిగే ప్రత్యేక పూజ లో భాగంగా హుజూర్నగర్ కు చెందిన వికాస తరంగిణి శాఖ అధ్యక్షురాలు కొత్త కళావతి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూలు పళ్ళు వస్త్రాలతో సారె సమర్పించారు. అనంతరం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయ విశిష్టతను తెలుసుకున్న వారు ధనుర్మాసంలో జరిగే గోదాదేవి కళ్యాణాన్ని పురస్కరించుకొని ఈ నెల రోజులు అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమంలో భాగంగా నేడు అమ్మవారికి సారె సమర్పించడం అభినందనీయం అన్నారు. ఈ వికాస తరంగిణి భవిష్యత్తులో తమ గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. దేవాలయ చైర్మన్ మధుసూదన్ రావు ఆలయ ప్రధాన అర్చకులు ముడింబై శేషాచార్యులు లవకుశ చార్యులు, వికాస తరంగిణి ,కార్యవర్గ సభ్యులు కలకుంట్ల మాధవి ,గరిణె భారతమ్మ , అట్లూరి మంజుల , ఆలేటి లక్ష్మి, విజయ, సుజాత , విజయారెడ్డి, శారదా, భవానీ అరుణ కుమారి ,కళావతి , ఉమ ,పిచ్చమ్మ పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవ పోస్టర్ ఆవిష్కర ణ



చిలుకూరు, డిసెంబర్ 20, ప్రభాతవా

శ్రాంతి కరుణ మరియు ఐక్యత కోసం డిసెంబర్ 21 రాత్రి 8 గంటల సమయంలో జరిగే హార్ట్ ఫుల్ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రపంచ ధ్యాన దినోత్సవ పోస్టర్ను తహసిల్దార్ ధ్రువ కుమార్ ఆవిష్కరించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, జడ్పీ హైస్కూల్, గ్రామపంచాయతీ, పశువైద్యశాలలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్, సీసీ శివరాం ప్రసాద్, కేఎల్ఎన్ ఆచార్యులు, అభ్యసలు కస్తూరి రాములు, పుట్టపాక అంజయ్య, పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలి

మునగాల ,డిసెంబర్ 20, ప్రభాతవార్త



:పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్ డిసెంబర్ 22 నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచన ను ఉపసంహరించుకోవాలని అన్నారు. చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పొందడం కష్టం అవుతుంది అని తెలిపారు. పంటల కు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్ల ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుంది అని అన్నారు. గతం లో లాగా సొసైటి లు, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు, పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని, లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి..



కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

విశ్రాంత ఉద్యోగులు సమాజంలో ఉన్నత స్థానంలో గౌరవంగా జీవించేందుకు నకారా చేసిన కృషి చిరస్మరణీయమని, విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవలో ముందుండాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవంను పురస్కరించుకొని కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షన్ బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం సరి కాదని భావించి తన బాధ్యతగా న్యాయస్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకువచ్చేందుకు నకారా ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు ప్రాధాన్యత తగ్గించడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాల నుండి పెన్షనర్లతో పాటు సంఘ అభివృద్ధికి, సంఘం భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, హమీద్ ఖాన్, విద్యాసాగర్ రఘువర ప్రసాద్, వీరబాబు, హాజీ నాయక్, ఎస్ దాని, భ్రమరాంబ, శోభ, అమృత రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



మండలంలోని వల్లాపురం గ్రామ సర్పంచిగా కేశగాని సరిత లక్ష్మణ్ గౌడ్, ఎన్నికైన సందర్భంగా శనివారం నడిగూడెం మండల రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ,సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సర్పంచ్ భర్త లక్ష్మణ్ ఆర్ఎంపీ డాక్టర్ గా గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ నిరంతరము అందుబాటులో ఉండడంతో ప్రజలు గెలిపించారని ఆర్ఎంపీల సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్, గౌరవ అధ్యక్షులు బడే మియా, లక్ష్మీనారాయణ గౌడ్, మండల కార్యదర్శి కె. ఉపేందర్, సభ్యులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన జరిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ గంధమళ్ళ అజయ్ కుమార్, ఏ ఎస్ ఐ శ్రీనివాస రెడ్డి, పాస్టర్ జి ఆర్ అబ్రాహాము, నడిగూడెం, వేణుగోపాలపురం గ్రామాల సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, గడ్డం మల్లేష్ యాదవ్, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపి, నాయకులు ఎం డి అఫ్జల్, బుస్సా మహేష్, గుండు శ్రీనివాస్, చీమ ప్రభుదాస్, కాసాని శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన శోభ సంతరించుకున్న గ్రామపంచాయతీ భవనాలు




నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం ఈనెల 22న జరగనున్నందున గ్రామ పంచాయతీల భవనాలు ముస్తాబ్ అవుతున్నాయి. మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈనెల 22న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారము జరుగుతుంది. ఆ తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలకు రంగులు వేయిస్తున్నారు. భవనాలన్నీ నూతన శోభను సంతరించుకున్నాయి. రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు ఉన్న సంగతి తెలిసిందే. కొత్త పాలకవర్గాలు భవనాలను శుభ్రం చేయించి రంగులు వేసి ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. ఘనంగా ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు




## ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం



నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారము మిత్ర (మైండ్ ఇన్ ట్రైనింగ్ ఫర్ రైట్ అవేర్నెస్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆనాపాన ధ్యాన శిక్షణ ఇచ్చారు. గురుకుల విద్యాలయాల సంస్థ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.



కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విపశ్యన ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్ దమ్మ నాగార్జున సంయుక్త ఆధ్వర్యంలో మిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఎస్ఎన్ గోయెంకా బోధించిన ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తేనే విజయం సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఏకాగ్రతకు ధ్యానం ఎంతో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. పంచశీలాల గురించి నిర్వాహకులు బాలికలకు వివరించారు. అబద్ధం ఆడ వద్దని, దొంగతనాలు చేయవద్దని, జీవహింస కు పాల్పడవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సరైన జీవన విధానాన్ని అనుసరించాలని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి మాట్లాడుతూ ధ్యానం ఏకాగ్రతను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను జీవితంలో అమలు చేయాలన్నారు. ఈ విధమైన ధ్యాన శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. నాగార్జునసాగర్ విపశ్యన కేంద్రం ప్రతినిధి బృందం సురేఖ, అంజన, మంజుల, శాంతి, జయ, ప్రహల్లాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 లో ఉద్యోగం పొందిన నడిగూడెం వాసి

నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన గంట పొంగు రాజ్ కుమార్ గ్రూప్ త్రీ ఫలితాల్లో టీజీపీఎస్సీ లో సీనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం పొందాడు. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గంట పొంగు రామయ్య కుమారుడు రాజ్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. అనంతరం మునగాల మండలం ఆకు పాముల, కోదాడ లో ఉన్నత విద్య పూర్తి చేశారు. సివిల్స్ ప్రిపేర్ అవుతూ గ్రూప్ త్రీ ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు . ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్నేహితులు ఆయనను అభినందించారు.

## విద్యార్థిని, విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత

**హాలియా (తిరుమలగిరి సాగర్ ) ప్రభాతవార్త డిసెంబర్ 20 :**
మండల పరిధిలోని నాయకుని తండాలో ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పల్ రెడ్డి రామిరెడ్డి ఫౌండేషన్ సహాయ, సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ ముని నాయక్ చేతులు మీదుగా గురుకుల స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. పల్ రెడ్డి ఫౌండేషన్ సహకారం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరావత్ పూల బిచ్యాలు నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు నాగేందర్



నాయక్, ఒకటో వార్డు మెంబర్ మేరావత్ రంగ సాయి, ప్రధాన ఉపాధ్యాయులు పెరిక ప్రధాన ఉపాధ్యాయులు అంజిబాబు, ఉపాధ్యాయులు రామాచారి, రాజేష్ తావుర్య,.. మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ లో సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర, డిసెంబర్ 20 ప్రభాతవార్త**
రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమయానికి పారదర్శకంగా అందించాలని లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ అవగాహన గురించి ఏ డి ఏ సరిత రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండల కేంద్రంలోని గ్రోమో ర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమకు అవసరమైన యూరియా ముందుగానే బుక్ చేసుకొనీ డీలర్ వద్ద కొనే సౌకర్యం కల్పించబడిందన్నారు ఇకపై ఎరువుల కోసం రైతు క్యూల నిలబడాల్సిన అవసరం ఉండదని ఎరువులు అక్రమ నిలువలు దళారుల



బెడద తగ్గుతుందని తెలిపారు యాప్ల నమోదు చేసిన వివరాల ఆధారంగా యూరియా సరఫరా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు ప్రతి రైతుకు న్యాయం గాఎరువులు అందించాలనిస్పష్టం చేశారు రైతులు తమ మొబైల్ ఫోన్ లో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆధార్ భూమి వివరాలుతో ఎరువులకై నమోదు చేసుకోవాలని కోరారు వ్యవసాయ అధికారులు డీలర్లు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఓ సందీప్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

## జగదీశ్ రెడ్డి ని సన్మానించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డిని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి గంగాభవాని శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి జగదీశ్ రెడ్డి ఆహ్వానించగా ఆ రోజు వీలు కుదరకపోవడంతో సాగర్ నియోజకవర్గానికి వచ్చినప్పుడు కచ్చితంగా ఇంటికి వస్తానని హామీ ఇవ్వడంతో శనివారం సర్పంచ్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం వచ్చిన సందర్భంగా వరద వెంకటరెడ్డి ఇంటికి వచ్చి వారి ఆతిథ్యాన్ని స్వీకరించడంతో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఉద్యమ కాలంలో పనిచేసిన ఉద్యమ సందర్భాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని నియోజకవర్గం లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత రవీంద్ర కుమార్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## టైమ్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్ ఫుడ్ ఫెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**
హాలియాలోని టైమ్ స్కూల్‌లో శనివారం పాఠశాల డైరెక్టర్ల సమక్షంలో ఘనంగా సైన్స్ ఫెయిర్ ఫుడ్ ఫెస్ట్‌ను నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతతో పాటు ఆహార సంస్కృతిపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో టైమ్ స్కూల్ డైరెక్టర్లు మందా నరేందర్ రెడ్డి, మందా నర్సి రెడ్డి, కత్తి కోటి రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ శ్రీ త్రిదండి దేవనాద రామానుజ జీయర్ స్వామీజీ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, విద్యతో పాటు విజ్ఞానం, నైతిక విలువలు, సేవాభావం విద్యార్థుల జీవితంలో అత్యంత అవసరమని సూచించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, ఆరోగ్యం, ఆధునిక సాంకేతికత వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించాయి. విద్యార్థులు తమ నమూనాల పనితీరును వివరించడంతో సందర్శకుల్లో శాస్త్రీయ ఆసక్తి మరింత పెరిగింది. ప్రత్యేక ఆకర్షణగా రోబో డాగ్ మరియు యానిమేషన్స్, వ్యవసాయ డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫోటోగ్రఫీ, అలాగే ఫుడ్ విత్‌ఔట్ ఫైర్ అంశాలతో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాక్టికల్‌గా చూపించడం ద్వారా భవిష్యత్తు విజ్ఞానంపై అవగాహన కలిగించారు. అదే సమయంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్‌లో విద్యార్థులు తయారు చేసిన రకరకాల ఆరోగ్యకరమైన మరియు సంప్రదాయ వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా అగ్ని ఉపయోగించకుండా తయారు చేసిన వంటకాలు అందరి ప్రశంసలు పొందాయి. వివిధ ప్రాంతాలకు చెందిన ఆహార పదార్థాలను ప్రదర్శించడం ద్వారా ఆహార సంస్కృతి, పోషక విలువలపై అవగాహన కలిగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఆర్ఐ మాలె సతీష్ రెడ్డి, హాలియా మునిసిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి, హాలియా సీఐ శ్రీ సతీష్ రెడ్డి, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, అనుముల మండల ఎంఈఓ శ్రీనివాసయ్య హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు ప్రయోగాత్మక జ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అతిథులు అభినందించగా, పాఠశాల యాజమాన్యం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.






## ౹ కోటి 25 లక్షలతో టాకా రోడ్డు విస్తరణ

ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణం నుంచి నందిపాడు వెళ్లే టాకా రోడ్డును రూ. 1కోటి 25లక్షల వ్యయం తో విస్తరించనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తెలిపారు. శనివారం టాకారోడ్డు రహదారి విస్తరణ పనులు పరిశీలించి మాట్లాడారు. నార్కెట్పల్లి అద్దంకి రహదారి కి అనుసంధానంగా ప్రధాన రోడ్డు కావడం తో పాటు పెరిగిన జనాభా వాహనాల రాక పోకలకు సౌకర్య వంతంగా ఉండేందుకు రోడ్డు విస్తరణ చేపడుతున్న ట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూ. 1 కోటి 25 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం మొత్తం రూ. 74 కోట్లతో పట్టణ పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రతిపాదించగా, రూ. 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో నే రోడ్డు వెడల్పుకి హద్దులు నిర్ణయించి పనులు ప్రారంభం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ వెంకన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి , చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న యాదవ్, బలుగూరి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే ఉత్సవాలను జయప్రదం చేయండి

**డిసెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**
:పెన్షనర్స్ డే సందర్భంగా శనివారం 20 డిసెంబర్ 2025 న ఎస్.జి.పి.ఏ.టి. హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఇ.నరసింహా రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22 న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హనుమకొండ జిల్లా కార్యాలయ నూతన మీటింగ్ హాల్ ప్రారంభోత్సవము, మరియు 2026 వ సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ, జాతీయ పెన్షనర్స్ డే ఉత్సవాలను 22వ తేదీన ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియ పెన్షనర్స్ ఫెడరేషన్ చైర్మన్ పీ.కే.శర్మ , జనరల్ సెక్రెటరీ డి. సుధాకర్, పూర్వ చైర్మన్ ఎస్.ఎస్.దూబే, సెక్రటరీ జనరల్ జి.పూర్ణచందర్ రావు, ఎస్.జి.పి.ఏ.టి. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. రాజేంద్ర బాబు, ఎం.వి. నర్సింగా రావు, సత్య దేవ్ సింగ్ అధ్యక్షులు ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఉత్తర ప్రదేశ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. అతిథులుగా ఏ.శ్రీనివాస్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ హనుమకొండ, టి. రాఘవరెడ్డి రీజినల్ ఆఫీసర్ ఆర్ అండ్ బి, కె. జనార్దన్ రెడ్డి రిటైర్డ్ సి.ఈ. ఆర్ అండ్ బి మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర నాయకులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి పెన్షనర్ల సమస్యలను విపులంగా విశదీకరిస్తారు. రిటైర్డ్ అయిన పెన్షనర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎల్. ప్రకాష్, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, ఆర్థిక కార్యదర్శి సూర్య ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సింగారెడ్డి, సత్యనారాయణ, రమేష్ జ్యోతి రమణి, ఎల్. ప్రభాకర్ రెడ్డి, కె. దేవదాసు, వెంకటేశ్వర్లు, పి.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ సేవకు ప్రతిరూపం మదర్ తెరిసా





**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20**

ప్రేమ సేవ గుణాలకు ప్రతిరూపం మదర్ తెరిసా అని ఆమె ఎంతో మందికి ఆదర్శప్రాయురాలని సిస్టర్ బాల అన్నారు శనివారం సెయింట్ మేరీ సిబిఎస్సి స్కూల్ చర్లపల్లి ప్రిన్సిపల్ సిస్టర్ బాల అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి మదర్ తెరిసా నిర్మల హోంను సందర్శించి మతిస్థిమితం లేని వారిని సందర్శించి అక్కడ వారికి సేవలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటి మానవులకు సేవ చేయడం ఎంతో ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు ప్రతి ఒక్కరు కూడా మానవసేవే మాధవసేవ అనే భావనతో తోటి వారికి సహాయపడుతూ ఉండాలని కోరారు సిస్టర్ నిర్మల హోమ్ సందర్శన తమకు మరిచిపోలేని స్మృతి అని అన్నారు. సెయింట్ మేరీ స్కూల్లో(ది.తీ.ళీ.ని) చర్లపల్లి వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సిస్టర్ బాల , అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ రేజీ, ఉపాధ్యాయునిలు మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో మదర్ తెరిసా నిర్మలహోం ను సందర్శించి మతిస్థిమితం లేని వారి అందరిని చూసి పరామర్శించి వారికి తగిన సహాయంచేయడం జరిగింది.

## ఎమ్మెల్యే వీరేశం నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**నకిరేకల్ .ప్రభాతవార్త. డిసెంబర్ 20**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో మారు మోగింది ఎమ్మెల్యే వీరేశం పుష్ప దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు పడిపూజ కార్యక్రమానికి అనుబంధంగా ఉదయం శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర ఆలయం నుండి అయ్యప్ప స్వామిని నగరికల్ పట్టణ పురవీధులనుండి ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి అదే రోజు రాత్రి ఎమ్మెల్యే వీరేశం నివాస ప్రాంగణంలో పదునెట్టాంబడి మండపం ఏర్పాటుచేసి నిర్వహించిన పడిపూజలు భక్తులు అయ్యప్ప స్వామిని కొలుచుకున్నారు తిరుపతి చంద్రశేఖర్ గురు స్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు అయ్యప్పస్వామి నామస్మరణతో భక్తులు భజన పాటలు పాడుతూ భక్తి పారవంశంతో మైమరిచిపోయారు అయ్యప్ప శరణు ఘోష మధ్య అయ్యప్ప స్వామికి పంచామృత పంచామృతాభిషేకం నియాభిషేకం పాలాభిషేకం అత్యంత వైభవంగా అభిషేకాలు నిర్వహించారు అనంతరం పదునెట్టాంబడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అభిషేకాలు భజనుల తర్వాత భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నాకు అయ్యప్ప స్వామి అంటే ఎంతో ఇష్టం ఇంత మంది అయ్యప్ప భక్తుల చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకువస్తుంది ఈర్ష్య ద్వేషాలు దురాలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది నలభై ఒక రోజులు మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్ప స్వామి మీలో చూస్తాం కన్నీటి స్నానం ఒక్క పూట భోజనం కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్షపరుల్లో కలుగుతుంది అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడిపంటలతో ప్రజలత సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను ఇంత మంచి ఆధ్యాత్మికత వాతావరణంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందిఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి గురు స్వాములు ఆరాల వెంకన్న శేషరాజుపల్లి వీరస్వామి సంజీవరెడ్డి స్వామి దయాకర్ లక్ష్మీనారాయణ గౌడ్ స్వామి స్వామి సిగ శ్రీనివాస్ స్వామి లక్ష్మీనారాయణ స్వామి బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి స్వామి లక్ష్మీకాంత స్వామి శ్రీనివాస్ స్వామి నడికుడి సురేష్ స్వామి నడికుడి యశ్వంత్ స్వామి హేమంత్ స్వామి కృష్ణారెడ్డి స్వామి వెంక రెడ్డి స్వామి బాల స్వామి ప్రజాప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆశావర్కర్లకు పెండింగ్ బిల్లులు వెంటనే అందించాలి



**నాంపల్లి, 20డిసెంబర్, ప్రభాతవార్త:**

గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఆశావర్కర్ల లెప్రసీ సర్వే పెండింగ్ సర్వే డబ్బులు, ఎన్నికల్లో పాల్గొన్న డబ్బులను ప్రభుత్వం వెంటనే వారి అకౌంట్‌లో జమ చేయాలని కోరుతూ శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని సాగర్ గారికి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు లెప్రసీ లెప్రసీ సర్వేచెయ్యమని, తక్షణమే ఆశా వర్కర్ల అకౌంట్లో డబ్బులు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లని ప్రతిపనిలో ప్రభుత్వ సర్వేల్లో పనిచేయించుకొని డబ్బులు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మళ్ళీ ఇప్పుడు విధులు నిర్వహించాలంటూ చెబుతున్నారని, మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో డబ్బులు ఇవ్వకుండా, ఆశా వర్కర్లు హాస్పిటల్లో శుభ్రం చేయాలంటూ టాయిలెట్‌లు శుభ్రం చేయాలంటూ ఇది మీ బాధ్యత అంటూ చెప్పడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు 100 రూపాయలు చెల్లించి ఒక వర్కర్ ని పెట్టి పని చేయించాలి అనడం ఆందోళన కారణమని ఆమె అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం తప్పదని ఆమె అన్నారు వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల అధ్యక్షురాలు రామవత్ కవిత, కోరే లలిత, విజయలక్ష్మి ్మ, సిర్ర మమత, లక్ష ్మమ్మ, తదితరులు ఉన్నారు.

## వానరానికి అంత్యక్రియలు



**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 20 , ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో బ్రిడ్జి పై ప్రమాదవశాత్తు కోతి మరణించింది. శనివారం ఆ ఘటన చూసిన లింగగిరి గ్రామ యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. కోతిని అలా వదిలివేయకుండా , హిందూ మతాచారం ప్రకారం , మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ శివారులో అంత్యక్రియలు నిర్వహించారు . యువకులు చేసిన పనిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాము, గుంజ రాజశేఖర్, వినోద్, మహేష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## . కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20**



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతిరోజు తిరుప్పావై పాశుర పట్టణ సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు తెల్లవారుజామునే గోదాదేవి అమ్మవారిని పూజించి రంగనాయక స్వామికి మేలుకొలుపుగా పాశుర పట్టణ సేవలు అనంతరం విష్ణు సహస్రనామాలు లక్ష్మీ సహస్రనామాలు పటిస్తూ స్వామి అమ్మవార్లను భక్తులు కొలుచుకుంటున్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యులు, కమిటీ సభ్యులు ఐత రాజు రమేష్ సామ కొండల్ రెడ్డి, పసునూరి పాండురంగయ్య, దోసపాటి విష్ణుమూర్తి, ఇదుకుళ్ళ బిక్షమయ్య, బిళ్ళ కంటి శ్రీకాంత్, గీత, కొప్పు భాగ్యమ్మ, సబిత, రంగ ధనమ్మ, కళావతి తదితర భక్తులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడమే లక్ష్యం



**చండూరురూరల్, 20డిసెంబర్, ప్రభాతవార్త:**

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడమే తమ లక్ష ్యమని కొండాపురం సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ అన్నారు. చండూరుమండలంలో గల కొండాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశంను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడమే తన లక్ష ్యమని తెలిపారు. ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తానని తెలిపారు. అదేవిధంగా 7వ తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చినవారికి, 5016 రూపాయలు, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000 రూపాయలు, 6వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 3016 రూపాయలు, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000 రూపాయలు, అందిస్తామని, 5వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 2016రూపాయలు, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000రూపాయలు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థికి నోట్‌బక్స్ పంపిణీ తన సొంత ఖర్చుతో ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వడ్ల సేకరణ ఓ యజ్ఞం

**చండూరు, 20డిసెంబర్, ప్రభాతవార్త:**



రైతులు పండించిన వడ్లను కనీస మద్దతుధరతో రైతుల నుంచి కొనుగోలుచేసే ప్రక్రియ ఓ యజ్ఞం వంటిదని, చిత్తశుద్ధి, శ్రద్ధతో పనిచేస్తేనే విజయవతం అవుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ తెలిపారు. శనివారం ఆయన చండూరు లో గల రైస్‌మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్రక్‌షీట్‌లను క్లియర్ చేసుకోవాలని సూచించారు. రైస్‌మిల్లు యంత్రాంగంతో వడ్ల కొనుగోలు కేంద్రాలవారు సమన్వయం చేసుకుంటేనే ధాన్యం కొనుగోలు అనే యజ్ఞం నిర్విఘ్నంగా సకాలంలో పూర్తి అవుతుందని రఘునందన్ స్పష్టం చేశారు.

## నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం

**చండూర్ రూరల్, 20డిసెంబర్, ప్రభాతవార్త:**



జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం సో మవారం జరగనున్నది. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి యాదగిరి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ ఉపాధిహామీ సిబ్బందిలతో సోమవారం జరిగే సర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రతి గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేస్తూ పంచాయతీ కార్యదర్శులకు సభ్యుల ప్రమాణస్వీకారములపై తగిన సూచనలు జారీ చేశారు. అలాగే ఎంజీఎంఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# శివ శివ శంభో.... హర హ ర





నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

శివ శివ శంభో హర హర అంటూ ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా వేలాదిగా భక్తులు అమావాస్య సందర్భంగా చెరువుగట్టుకు చేరుకొని స్వామిని కొలుచుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ శ్రీశైలం గా వీరాజిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత మహిమాన్వితమైన రామలింగేశ్వర స్వామి వద్ద అమావాస్య రోజు స్వామి వారిని దర్శించి పూజించి ఏదైనా కోరుకుంటే అది తప్పక తీరుతుందని, శారీరిక మానసిక రుగ్మతలు తొలగిపోతాయని భక్తుల నమ్మిక.వారి వారి కోరికలు తీరిన వెంటనే మూడు, ఐదు, 11 అమావాస్యలు స్వామి సన్నిధిలో నిద్రించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఇదే విధంగా తమ తమ మోక్కులు తీర్చుకోవడానికి ఒక వైపు ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా నల్లగొండ జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి కూడా వేలాదిగా భక్తులు క్షేత్రానికి చేరుకొని స్వామిని దర్శించి పూజించి మొక్కులు తీర్చుకోవడానికి తరలివచ్చారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా తెల్లవారుజామునుండే స్వామివారి సన్నిధిలో సుప్రభాత సేవ,నిజరూప అభిషేకం, నిత్య కైంకర్యములు,స్వామివారి మహా మండపంలో సామూహిక అభిషేకములు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులు స్వామివారి సన్నిధిలో పూజా, అర్చనలు నిర్వహించి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలో ఒకవైపు చలి తీవ్రత పెరుగుతున్నప్పటికీ అంతటి చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు తండోపతండాలుగా వచ్చి చెరువుగట్టు క్షేత్రాన్ని జనసంద్రంగా మార్చారు.రాత్రి తెల్లవారులు హరణామ స్మరణ చేస్తూ చలికి వణుకుతూనే భజనలు చేస్తూ స్వామివారిని స్మరించుకుంటూ జాగరణ చేసి తెల్లవారుజామునే అంతటి చలిలో కూడా స్వామివారి పుష్కరిణిలో స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కట్టారు. శుక్రవారం సాయంకాలం స్వామివారి మహా మండపంలో వేంచేసి ఉన్న స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య, శైవాగమ శాస్త్ర ప్రకారం ఆలయ అధికారుల పర్యవేక్షణలో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. లక్ష పుష్పార్చన కార్యక్రమానికి కోహెడ వాస్తవ్యులు కళ్లెం వెంకటరెడ్డి అనురాధ దంపతులు రూ. 20,000 / విరాళంగా ఇచ్చారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి యస్.మోహన్ బాబు, ఆలయ అర్చకులు దాతలకు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు, వేద ఆశీస్సులు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ఈ విధంగానే ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.




## అభిమానికి ఆత్మీయ శుభాకాంక్షలు



నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన జెర్రీ పోతుల భరత్ గౌడ్ కు ఎన్నికల సమయంలో తనకు ఎంతగానో సహకరించిన తన అభిమాని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్టపల్లి నాగరాజు కు పుట్టినరోజు సందర్భంగా శనివారం నార్కెట్పల్లి బైపాస్ వద్ద గల హోటల్ మద్రాస్ కేఫ్ లో శాలువా కప్పి పులమాల వేసి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరులు మట్టిపల్లి నాగరాజు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నార్కెట్పల్లి సర్పంచిగా తన గెలుపుకు ఒక మెట్టుగా నిలబడి ఎంతగానో సహకరించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు. అభిమానులు, కార్యకర్తలు. మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని మట్టపల్లి నాగరాజు కిజన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం



నకిరేకల్. ప్రభాతవార్త. డిసెంబర్ 20

నకిరేకల్ సెంటర్లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరు కాచే బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని నల్ల బ్యానర్ తో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యము చేస్తూ పార్లమెంటులో విబి రాంజీ 25 బిల్లును ప్రవేశపెట్టిందన్నారు వ్యవసాయ కార్మికులకు పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన కోట్లాదిమంది పేదలకు ఉపాధిని కల్పిస్తూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ కు వామపక్షాల మద్దతుతో తెచ్చిన ఈ పథకమును రానున్న రోజుల్లో ఎత్తివేసేందుకు వి బి రామ్ జి పేరు మార్చి ప్రజలను ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నిర్వీర్యం చేస్తూ నీరుగారుస్తుంది అని ఆరోపించారు ఈ చట్టం వలన ఉపాధి కూలీలకు తీరని అన్యాయము జరుగుతుంద యొక్క మహాత్మా గాంధీ పేరు మార్చి వికసి భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ్ అనే పేరు పెట్టడం సమంజసం కాదన్నారు గతంలో ఉన్న ఉపాధి హామీ చట్ట ప్రకారం 100 రోజులు తగ్గకుండా పని కల్పించాలని కోరారు పని దినాలు 200 రోజులకు పెంచాలని కూలీని 307 రూపాయల నుండి 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు ఈ బిల్లు ద్వారా జరిగే నష్టాలను ప్రజలకు అర్థం చేసేందుకు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఈనెల 20 నుండి 23 వరకు అన్ని గ్రామాలలో పార్లమెంట్లో తెచ్చిన బిల్లు పత్రాలను దహనం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు పార్టీ మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్ గురుజస్వరూప మండల కమిటీ సభ్యులు యార్కలి అంజయ్య కొప్పుల అంజయ్య సాకుంట్ల నరసింహ బండమీది ఎల్లయ్య ఏర్పుల తాజేశ్వర్ పొన్నాల శశికళ జిల్లా ఉపేందర్ బొడ్డుపల్లి లక్ష్మీనరసయ్య కడపర్తి శాఖ కార్యదర్శి రామచంద్రయ్య రామచంద్రయ్య బెల్లి వెంకన్న తాటికల్లు శాఖ కార్యదర్శి కాడింగు యాదయ్య గిల కత్తుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం



శాలిగౌరారం ప్రభాతవార్త డిసెంబర్ 20

శాలిగౌరవం మండలం కేంద్రానికి చెందిన ఈనాడు విలేఖరి తల్లూరి వెంకన్న అకాల మరణం విషయం తెలుసు కున్న చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వెంకన్న కుటుంబానికి10.000/ (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు వారి కుటుంబానికి అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు వెంకన్న మరణం తీరని లోటు ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలి ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు చామల జైపాల్ రెడ్డి లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ బుడిగే శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు చింత ధనుంజయ లయన్స్ ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్ బీసీ సెంబర్ డెంకల సత్యనారాయణ వార్డు సభ్యులు బట్ట యశోద శీను గండమల్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు అన్నదానం



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

ప్రముఖ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి వచ్చే భక్తుల కొరకు మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, చెరువుగట్టు ఆర్చి వద్ద ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యానదాన సత్రం, వృద్ధాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తుల కొరకు దాతల సహకారంతో సత్రం నిర్వాహకులు రంగా శేఖర్ గుప్తా, మీలా సోమయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్రం నిర్వాహకులు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజు కేవలం వైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే ప్రతి భక్తునికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, దాతలు, భక్తులు,పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా

డిండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త,

రైతులు ఫర్టిలైజర్ దుకాణాలు మరియు పరపతి సంఘాల వద్ద బారులు తీరకుండా యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియా కొనుగోలు చేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారిని (ఏవో) రెహనా తెలిపారు. ఎరువుల అమ్మకంలో ప్రవేశపెట్టబోతున్న నూతన విధానంపై వ్యవసాయ శాఖ అధికారులకు, అధికృత ఎరువులు వ్యాపారులకు గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈరోజు నుంచి ఈ విధానం అందుబాటులోకి వస్తుందని, ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే జరగనున్నాయి. మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయవలసి ఉంటుంది. రైతు యొక్క సాగు విస్తీర్ణం, సాగు చేసే పంట ఆధారంగా ఎరువుల సరఫరా ఉంటుందన్నారు. రైతులు యాప్ లో తమకు సౌకర్యంగా ఉన్న అధికృత డీలర్ లేదా సహకార సంఘాన్ని ఎంపిక చేసుకోవచ్చునని, యూరియాని బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుందన్నారు. ఐడితోపాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని ఎంపిక చేసుకున్న డీలర్ లేదా సహకార సంఘం దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చునని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా సరఫరా 4 విడుతలుగా విభజించబడింది. ఎకరం ఉన్న రైతుకు ఒకే విడతలో యూరియా అందుతుంది. 15 ఎకరాలు ఉన్నవారికి రెండు విడతల్లో అందుతుంది. 520 ఎకరాలకు మూడు విడతల్లో మరియు 20 ఎకరాలకు నాలుగు విడతల్లో ఎరువుల సరఫరా ఉంటుందన్నారు. చరవాణిలోని ప్లే స్టోర్ నుంచి ఖఫర్టిలైజర్ యాప్ఖి ను డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో సంబంధిత రైతు పట్టాదారు పాసుపుస్తకం సంఖ్యను నమోదు చేయగానే ఆధార్ కు లింక్ చేసిన నంబర్ కు ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేయగానే రైతు భూవిస్తీర్ణం సాగు చేసిన పంటల



వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా లభ్యమవుతుందో కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో రెహనా ఏఈఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**శారీరక సామర్థం మెరుగుపడుతుంది**

**గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీఢాకారులుగా తీర్చిదిద్దడానికి ఫౌండేషన్ తరపున సహకరిస్తాం క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**నల్గొండ టౌన్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రీమియర్ లీగ్ 6 (ఎన్పీఎల్6) క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి సాధించిన క్రీడాకారులకు నగదు చెక్కుతోపాటు ట్రోఫీలను అందజేశారు. ఇటువంటి టోర్నమెంట్ ను రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలో కూడా నిర్వహిస్తామని, గ్రామీణ ప్రాంతాలలో టాలెంట్ మఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీఢాకారులుగా తీర్చిదిద్దడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున సహకరిస్తామని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్బాల్ లాంటి ఆటలు ఆడడానికి పది ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలని అన్నారు. నూతన స్టేడియం ఏర్పాటు కోసం రాష్ట్ర



ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడటం వల్ల శారీరక సామర్థం మెరుగవుతుందని అన్నారు. ఈ మైదానంలో క్రికెట్ ఆటను చూస్తుంటే చిన్ననాటి మేము ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలి

**,రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్స వాలు!**

**!2026 రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి డిసెంబర్ 20**



శనివారం ఆయన జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు2026 పై హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు భద్రత సామాజిక భద్రత అని ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని మంత్రి అన్నారు. గతంలో రోడ్డు భద్రత వారోత్స వాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్స వాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు . జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలపై ఈ నెలాఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమ నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్స వాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుంది. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం ఆయన చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర స్థాయి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్ లు హాజరు కాగా,జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఏ ఎస్ పి రమేష్, ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, రవాణా శాఖ డిటిసిపి వాణి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**· నల్గొండ టౌన్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సమయానికి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం "మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ" లో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకుని, నేరుగా సమీప డీలర్ వద్ద పొందే సౌకర్యం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు. ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని, ఎరువుల అక్రమ నిల్వలు, దళారుల బెడద తగ్గుతుందని చెప్పారు. యాప్లో నమోదు చేసిన వివరాల ఆధారంగా యూరియా సరఫరా, పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందుతాయని స్పష్టం చేశారు.రైతులు తమ మొబైల్ ఫోన్లో యాప్ను డౌన్లోడ్ చేసుకుని ఆధార్, భూమి వివరాలతో ఎరువులకై నమోదు చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ



అధికారులు, డీలర్లు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ వ్యవస్థల ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు జిల్లా, మండల స్థాయిలో ఎంత యూరియా డీలర్ల దగ్గర ఉన్నదో ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు. ఇది శాస్త్రీయమైన యాప్ అని, ఒక రైతుకు ఉన్న 5 ఎకరాల వ్యవసాయంలో ఎంతవరకు యూరియా అవసరామో ఈ యాప్ ద్వారా ఇస్తారన్నారు. ఈ యాప్ నిపుణులు తయారు చేశారని, చిన్న చిన్న మార్పు చేర్పులు అవసరమైనా, లేదా రైతులకు ఏమైనా సమస్యలుంటే ఏవో లేదా జెడిఏ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ యాప్ వల్ల బోగస్ కంపెనీలు లేకుండా, బ్లాక్ మార్కెట్ జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ యాప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, వ్యవసాయ శాఖ మంచి అడుగు వేసిందని, అవసరమైతే రెవిన్యూ సిబ్బంది ని ఉపయోగించుకుంటామని తెలిపారు.ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని రైతులు ఉపయోగించుకొని రాష్ట్రలో నల్లగొండ నెంబర్ వన్ స్థానాన్ని పొందే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరు శ్రీనివాస్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఫెర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ క్రీడలో సౌత్ జోన్ పోటీలకు తిరుమల సిరి ఎంపిక

**నల్గొండ టౌన్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందినటువంటి తిరుమల సిరి బి .ఏ (ఈ హెచ్ పి) సెకండ్ ఇయర్ విద్యార్థిని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నిర్వహించినటువంటి ఫుట్బాల్ క్రీడలో సౌత్ జోన్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈమె ఈనెల 30వ తేదీన అలగప్ప యూనివర్సిటీ తమిళనాడులో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మరియు ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ ఏ. మల్లేశం లు ఆ విద్యార్థిని అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, హిస్టరీ అధ్యాపకుడు నర్సింగ్ కోటయ్య, ఎన్సిసి ఆఫీసర్ సిహెచ్ సుధాకర్, డాక్టర్ అంకుష్ లు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

**.డిసెంబర్ 20 ప్రభాత వార్త**

తిప్పర్తి గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని జంగారెడ్డిగూడెం గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంచర్ల ప్రభాకర్ రెడ్డి(55) శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పనుల నిమిత్తం కులం వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకొని భోజనం అనంతరం ఇంట్లో నిద్రించాడు. శనివారం ఉదయం మూర్తిడి భార్య కవిత లేపే ప్రయత్నం చేయడంతో ఎంతకు లేవలేదు. ఆందోళనకు గురైన ఆమె ఇంటి పక్కన వాళ్ళని పిలిపించి లేపి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ దాసరి జానయ్య పరామర్శించి నివాళులు అర్పించారు. మృతుడికి భార్యతోపాటు కుమారుడు సంతానం ఉన్నారు.

# ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 20**

శనివారం ఉదయాదిత్య భవన్ లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో ఆన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు ,ఫిక్స్డ్ డిపాజిట్లు ,రికరింగ్ డిపాజిట్లు, షేర్లపై వచ్చే డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లైమ్లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లైమ్ చేయకుండా మిగిలిపోతున్నాయని అన్నారు.ప్రజలు తమ పేరుపై ఉన్న అన్క్లెయిమ్డ్ డిపాజిట్లు, మర్చిపోయిన ఖాతాలు, నిలిచిపోయిన డివిడెండ్లు వంటి అంశాలపై తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పారు. కొందరు ఖాతాదారులు చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు,నామినేషన్ లేకపోవడం, కేవైసీ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో తమ సొంత డబ్బును పొందలేకపోతున్నారని, ఈ నేపథ్యంలోప్రతి ఖాతాదారు తన బ్యాంకు ఖాతా వివరాలు అప్డేట్ చేసుకోవాలని,నామినీని తప్పనిసరిగా నమోదు చేయాలని,షేర్లు, మ్యూచువల్ ఫండ్లకు సంబంధించి డీమ్యాట్ ఖాతా వివరాలు సరైనవిగా ఉంచాలని,బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ సంస్థలు, పెట్టుబడి సంస్థలు గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఆన్ క్లైమెడ్ డబ్బును క్లైమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని,ఇందుకు అవసరమైన పత్రాలు, ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, కార్మికులు, రైతులు వంటి వర్గాలకు తమ పేరుపై ఉన్న పొదుపులు, పెట్టుబడులు, బీమా లాభాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సీ ,ఎస్టీ, బీసీల విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించడంలో నల్గొండ జిల్లా మొదటి స్థానం లోకి రావడానికి బ్యాంకర్ల కృషి అభినందనీయమన్నారు. ఒక్క నల్గొండ జిల్లా బ్యాంకుల లోనే 66 కోట్ల రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటే, భారతదేశ మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిసి సుమారు 2500 కోట్లు రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటాయని, వాటిని వినియోగించుకోవాలనిచెప్పారు. "మీ డబ్బు మీ సొంతం" చేసుకోవాలని, దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు.సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒక ఖాతాదారునికి సంబంధించి 18 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడినందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రం ,ప్రకాశం బజార్ లోని ఎస్బిఐ మేనేజర్ మైత్రిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. అలాగే మర్చిపోయిన తన అన్క్లెమ్డ్ ఖాతాలో ఉండిపోయి తిరిగి పొందిన ఖాతాదారునికి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జిఎం ఎంజీ సుప్రభాత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఎస్బిఐ ఆర్ఎం శివకృష్ణ , టి జి బిఆర్ ఎం విజయ్ కుమార్ , నాబార్డిపిఎం వినయ్ , ఎల్డిఎం శ్రామిక్ పాల్గొన్నారు.

# జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు సమన్వయంతో కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:





జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి తదితర సంబంధిత విభాగాల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డ్రగ్స్ నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి రవాణా, సరఫరాకు పాల్పడిన వారిపై పోలీస్ శాఖ ద్వారా 4 కేసులు, ఎక్సైజ్ శాఖ ద్వారా 1 కేసు మొత్తం 5 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు మాదకద్రవ్యాల రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడినా ఎన్ డి పిఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలకు అర్హులవుతారని హెచ్చరించారు. కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, ఆర్థిక నష్టాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, సంబంధిత అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## మహాదేవపురం గ్రామ అభివృద్ధికి సహకారం

ఎమ్మెల్యేబీబీనగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



:మహాదేవపురం గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని మహాదేవపురం గ్రామానికి చెందిన సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ పాలకవర్గం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తో పాటు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్, గాండ్ల రమేష్, చెవుల భవాని కరుణాకర్ రెడ్డి, మునిగళ్ళ నాగమణి జంగయ్య, మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, దండెం జహంగీర్, గాండ్ల నగేష్, మునిగళ్ళ కొండల్, కందాడి భూపాల్ రెడ్డి, వెంగళ భూపాల్ రెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, మునిగళ్ళ సంజీవ, మునిగళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘాల కమిటీ డిమాండ్

భువనగిరి రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ2005 చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, ఆజీవిక మిషన్, జీ రామ్ జీ బిల్లును అమలు చేయడం మోడీ ప్రభుత్వం గ్రామీణ భారతానికి మరణ శాసనమేనని, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థసుందరయ్య భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న అనేక పథకాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు బానిసత్వం చేసేలా కొత్త పథకాలను ప్రారంభి పేద వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నూతన చట్టాలను విరమించుకొని, రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న పథకాలను కొనసాగించాలని అన్నారు. లేనియెడల వ్యవసాయ సంఘాలు, కార్మికులు, పేదలు ఐక్యమై ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్, సురుపంగా శివలింగం, బట్టు రామచంద్రయ్య, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, కొండమడుగు రమేష్, బర్రె సుదర్శన్, మాటూరి బాలరాజు, కొమటిరెడ్డి చంద్రారెడ్డి, కాషపాక మహేష్, గద్దం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, భాస్కర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

బీబీనగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ల్యాబ్ పరిశీలించారు. ఓపి రిజిస్టర్ ను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించి మందుల పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల రోగులకు నమ్మకం కలిగించేలా పనిచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## విద్యుత్ వినియోగదారుల ఫోరం సమావేశం

పెద్దసంఖ్యలో పాల్గొన్న విద్యుత్ వినియోగదారులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేకంగా ఫోరం సమావేశం నిర్వహించామని సిజిఎం రామానుజ నాయక్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని జమ్మిగడ్డ లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో సిజిఎమ్ రామానుజ నాయక్ పాల్గొని వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదు ను నమోదు చేసుకుని నేరుగా పిర్యాదుదానికి సమాధానం తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వినియోగదారులు పాల్గొని కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ లు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. గృహాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు వెంకటేష్, సూర్యాపేట ఎస్ ఇ ఫ్రాంక్లిన్, డి ఇ స్వామి నాయక్, శ్రీనివాస రావు ఎడి, రాములు నాయక్, వెంకట కృష్ణయ్య డి టి, ఎల్ సి గోపయ్య, ఎ ఇలు, లైన్ మెన్ లు సిబ్బంది ఫిర్యాదారులు అంతటి విజయ్ వాసు నిమ్మల వెంకన్న, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ పిసిసి అధ్యక్షున్ని కలిసిన పోత్నక్

భువనగిరి రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు 80!! గెలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని భువనగిరి వాసులు, కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతి కార్యకర్తకుగుర్తింపు ఉంటుందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ,మున్సిపల్, ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, బాలేశ్వర్ తదితరులు



# కనుల పండువగా మహా పడి పూజ

బీబీనగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

:బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడలో ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణం లో రావుల మనస్వి కన్నె స్వామి, శేఖర్ గురు స్వామి మహా పడి పూజ శనివారం కనుల పండువగా నిర్వహించారు. శంకర్, రాజమల్లేష్ గురుస్వాము ల ఆధ్వర్యంలో అభిషేకం, అలంకరణ, పుష్పాభిషేకం, ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పల దారులు ఆలపించిన అయ్యప్ప భక్తి భజనలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం పడి వెలిగించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగళ్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, నరేందర్ రెడ్డి, బొరాస మండల నాయకుడు బొక్క జైపాల్ రెడ్డి, బీబీనగర్, రహీంఖాన్ గూడ, నెమరగోముల సర్పంచులు పంజాల శ్రీనివాస్, అల్లం శ్రుతి, యర్రబోతు స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 20. ప్రభాతవార్త:.**

రైతుల వ్యవసాయ అవసరాల కొరకు వినియోగించే యూరియాను సులభతరంగా, త్వ రిత గతిన పొందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రైతులు సద్వినిగా చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి !! ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ ౽ సైదా నాయక్ అన్నారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరతను నివారించేందుకు రైతులు ముందస్తు గా సమాచారం తెలుసుకునేందుకు ఈ యాప్ ద్వారా యూరియా లభ్యతను తెలుసుకొని ఈ యాప్ లోనే బుకింగ్ చేసుకోవాలన్నారు. వెంటనే సంబంధిత షాప్ వద్దకు రైతులు ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ తో వెళ్లి యూరియాను పొందవచ్చు న్నారు. ఈ యాప్ ద్వారా యూరియా విక్రయంలో పారదర్శకత పెరగడంతో పాటు బ్లాక్ మార్కెట్



అవకాశం ఉండదన్నారు. యాప్ వినియోగంపై సందేహాలు ఉంటే సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. ఎరువుల డీలర్లు ఈపాస్ ఆధారంగా యూరియా విక్రయించాలని రోజువారి రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అక్రమాలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవ న్నారు. ఈ కార్యక్రమంలో విశ్వమిత్ర ఫర్టిలైజర్ యజమాని హరిబాబు, సిబ్బంది ఉన్నారు.




## పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండల విద్యాధికారి ఉట్లపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామవత్ మంగ్యా నాయక్ శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్దులకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని, పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు. అనంతరం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీనియర్, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు మండల విద్యాధికారినీ శాలువ, పూల దండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంగళ, ధర్మనాయక్, కరుణాకర్ రెడ్డి, భిక్షపతి, రాజు, బంజారా ఉద్యోగుల సంఘం దశరథ్ నాయక్, గుడిపాటి కోటయ్య యాదవ్ వివిధ సంఘాల నాయకులు చేగొండి మురళీ యాదవ్, పుట్ల నాగేశ్వర్ రావు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులల్లో పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త:.**

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని పి.ఎం. శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం విద్యార్థుల కోలాహలంతో సందడిగా మారింది. విద్యార్థుల జ్ఞాపకశక్తిని, ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పరీక్షి ంచేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో క్విజ్ మరియు స్పెల్ బీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు వివిధ బృందాలుగా విడిపోయి పోటీపడ్డారు. క్విజ్ పోటీలో జనరల్ నాలెడ్జ్, సైన్స్, గణితానికి సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు వేగంగా సమాధానాలు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. స్పెల్ బీ పోటీలో కఠినమైన ఆంగ్ల పదాలను అనర్గళంగా ఉచ్చరించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థు లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. వెంకటరమణ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోరని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకత



బయటకు వస్తుందని తెలిపారు, అనంతరం పాఠశాల చైర్మన్ చెరుకుపల్లి నాగమణి మాట్లాడుతూవిద్యార్థులు చిన్నతనం నుండే పోటీ ప్రపంచానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, నరసింహారావు, వెంకన్న, రేణుక, సంధ్య, విజయ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెరుకుపల్లి నాగమణి పాల్గొన్నారుఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ఈ చొరవపై హర్షం వ్యక్తం చేశారు.

## బీ ఆర్ ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన బీ ఆర్ ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను శనివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఘనంగా సన్మానం చేశారు. భాస్కర్ రావ్ మాట్లాడుతూ గెలిచిన వారు సమస్య ల పరిష్కారం తో పాటు పార్టీ బలోపేతానికి సంసిద్దులు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్ ,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ,కుర్ర శ్రీను నాయక్, సైదులు రెడ్డి, కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ ,మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## విద్య అనేది ధనార్జన కోసం కాకుండా జ్ఞానాన్ని సంపాదించుకునే విధంగా ఉండాలి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**

విద్య అనేది ధనార్జన కోసం కాకుండా జ్ఞానాన్ని సంపాదించుకునే విధంగా ఉండాలనీ శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ స్వామి వారు అన్నారు. శనివారం ఆయన ధర్మ ప్రచారంలో భాగంగా హాలియాలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్లోక స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయం , నేటి విద్యా వ్యవస్థలో దేశ సంప్రదాయాన్ని, సంస్కృతిని, ప్రతిబించేలా విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రవచనం ఇచ్చారు. రామాయణము, మహాభారతము, భగవద్గీత ఏదో ఒక మతానికి ఆపాదించింది కాదని.. సమాజంలో ఒక వ్యక్తి వికాసానికి ఇవి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ వీటిని చదివి అర్థం చేసుకొని మంచి జీవితానికి పునాది వేసుకోవాలన్నారు. అనంతరం టైం స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన వాటిని పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయమైన పండగలు, ఇతిహాసాలు, వ్యాకరణాలు, రామాయణము,



రాముని గుణగణాలు వీటిపై తయారు చేసిన చిత్రాలను చూసి ఆయన ఆనందం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం స్థానాచారులు గోవర్ధన రాఘవాచార్యులు, శ్లోక స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు, న్యూకిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ మనది రవీందర్ శ్రీలత, టైం స్కూల్ డైరెక్టర్లు కత్తి కోటిరెడ్డి, మందా నరేందర్ రెడ్డి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి హమాలీ సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌కు ఆత్మీయ సన్మానం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 20 (ప్రభాత వార్త)**

అర్వపల్లి హమాలీ సంఘం ఆపద్బంధవుడిగా నిలిచిన నూతన సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్‌ను హమాలీలు ఆప్యాయంగా, ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి ్మ నరసింహ ఐరన్ మార్చంట్ యజమాని చిల్లంచర్ల నాగేందర్‌తో పాటు హమాలీ సంఘ అధ్యక్షులు సాయిని కృష్ణ, ఉపాధ్యక్షుడు బైరు రాంబాబు, ప్రధాన కార్యదర్శి కోమారి మహేష్, కోమారి నాగరాజు పాల్గొనగా, జోర్కచంద్రయ్య, కనుకు మల్లేష్, సురేష్, రవి, కవి, వెంకన్న, శ్రీను, లక్ష ్మణ్, గణేష్, లింగమంతులు, నర్స య్య, సైదులు, వీరయ్య, నరేష్ తదితరులు హాజరై సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## కొండూరు శోభన్ బాబుకు వాసవి ఇంటర్నేషనల్ ఉత్తమ అవార్డు

**హాలియా, ప్రభాతవార్త డిసెంబర్ 20**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2025 ఉత్తమ అవార్డు (బెస్ట్ అవార్డ్)ను డిస్ట్రిక్ట్ నల్లగొండ వీ 104 ఏ ఇన్చార్జ్ కొండూరు శోభన్ బాబు అందుకున్నారు. శంషాబాద్‌లోని క్లాసిక్-3 కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందజేశారు. అవార్డు అందుకోవడం పట్ల శోభన్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, సాయిబాబా గుడి చైర్మన్ తేలప్రోలు శేఖర్, వీరమల్ల కృష్ణయ్య, బచ్చు వెంకన్న, బచ్చు సతీష్, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొండూరు గణేష్, కొండూరు వెంకటేశ్వర్లు, మంచుకొండ ప్రభాకర్, గంద మహేష్, మంచుకొండ వెంకటేశ్వర్లు, సముద్రాల దామోదర్, సముద్రాల శ్రీనివాస్, అరవింద్, కట్ట మనోహర్ అభినందనలు తెలిపారు. అలాగే వాసవి క్లబ్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరమల కళావతి, వాసవి క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు, పేరూరు గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు శోభన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ లు పనిచేయాలి

### ఎన్నికల్లో డబ్బు ప్రవాహం పెరగడం ఆందోళనకరం

### ఎన్నికల్లో గెలుపోటములు సహజం

### గర్వంతో కాకుండా ఒదిగి పనిచేయండి

హుజూర్ నగర్ టౌన్, హుజూర్ నగర్ రూరల్, ప్రభాతవార్త :




స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా స్థానిక సమస్యల పరిష్కారానికి సరైన నాయకత్వంతో పరిష్కరించేలా కృషి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఇక్కడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తో గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించి ,పార్టీ బలపరిచిన అభ్యర్థు ల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 146 గ్రామ పంచాయతీలో మెజార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు గెలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ని కల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఓటమి గల కారణా లను స్థానిక నేతలతో కలిసి సమీక్ష చేసి సమన్వయపరచుకొని రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎక్కువ స్థానా లు గెలిచేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపోటములు సహజమన్నా రు సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరూ గెలిచా మనే గర్వం తో కాకుండా ఒదిగి ప్రజలతో మమేకమై గ్రామ అభి వృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పదవి వచ్చిన తర్వాత బాధ్యత పెరిగింది అనే విషయం గుర్తించి ప్రజలకు సేవ చేయడం ద్వారా పేరు తెచ్చుకో వాలన్నారు. మీరు నేను కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృ ద్ధి చేసేలా కలిసి పని చేద్దాం అన్నారు. స్థానిక ఎన్నికల్లో ధన ప్రభావం బాగా పెరగడం ఎంతో కలిసి ఎంతో కలచి వేస్తుందని రాజకీ యాలు ఇలా దిగజారుడు గా మారటం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులను కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఉగాది పండుగ రోజున పేదలకు రేషన్ కార్డుల ద్వారా ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యం పథకం సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ప్రారంభిం చడం తన రాజకీయ జీవితం లో ఎంతో సంతోషాన్ని ఇచ్చిన కార్యక్రమమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 1500 కోట్లతో పాత వెల్లటూరు వద్ద మహాత్మా గాంధీ లిఫ్ట్, జాన్ పహాడ్ వద్ద 30 కోట్లతో పదివేల ఎకరాలకు నీరు అందించే జవహర్లాల్ లిఫ్ట్ పథకం తోపాటు దొండపాడు బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ తో సాగర్ చివరి రైతు ల వేలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామని అన్నారు. కోట్లాది రూపాలతో పంచాయ తీరాజ్ ఆర్ అండ్ బి నూతన రహదారులు నిర్మిస్తు న్నామని అలాగే విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న జూనియర్ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతుల కోసం 12 కోట్ల రూపాయలను కేటాయిం చామన్నారు. గడ్డిపల్లిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు



చేస్తున్నామన్నారు. నియోజకవర్గ కేంద్రం నుంచి మట్టపల్లి వరకు రూ 80 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడు తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి సిటీ స్కాన్ , డయాలసిస్ సెంటర్ తో పాటు రోగుల చికిత్స కోసం అదనపు భవనాన్ని నిర్మించామన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించి 4,800 మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచుల కు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగు తుందని తెలిపారు. మార్చి ఏప్రిల్ నాటికి నియోజకవర్గంలో పేదలకు 3,500 పక్కా ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. నూతనంగా గెలిచిన సర్పంచులకు ఒక్కొక్కరికి 25 నుంచి 30 ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటిం చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాలను బాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, సాముల శివారెడ్డి, ఈడుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, ఎరగాని నాగన్న గౌడ్, మోతీలాల్ నాయక్, మంజు నాయక్, చక్కెర వీరారెడ్డి, గూడెపు శ్రీనివాస్, తేజావత్ రవి నాయక్, సైదులు నాయక్, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు

## గ్రామీణ రహదారులకు తారు రోడ్లు

### నెరవేరనున్న దశాబ్దాల కల

నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో మారుమూల గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణం జరుగుతుండడంతో దశాబ్దాల కళ నెరవేరి మహర్దశ చేకూరనున్నది, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 4.90 కోట్ల రూపాయలతో కమలా నగర్ నుండి గంట వారి గూడెం తెలగరామయ్య గూడెం రహదారిలో తారు రోడ్డు నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి,3.30 కల్లూరు నుండి లాల్ లక్ష్మీపురం మేడారం రోడ్డు, 4 కోట్లతో పాత నేరేడుచర్ల నుండి బట్వానికుంట మీదుగా చింతకుంట్ల వరకు తారు రోడ్డు నిర్మించారు, 3.50 కోట్ల రూపాయలతో బూర్గులతండా నుండి సోమవరం నుండి సోమప్ప దేవాలయానికి, 3.50 కోట్ల తో కందుల వారి గూడెం నుండి కల్మలచెరువు వరకు, 2.30 కోట్లతో నేరేడుచర్ల నుండి కోదండ రామాపురం రోడ్డు పనులు, ఒక కోటితో దాచారం నుండి శ్రీరాంనగర్, 1.80 కోట్లతో దాచారం నుండి నారాయణగూడెం, 70 లక్షలతో రోళ్లవారి గూడెం నుండి కోటయ్య గూడెం తారు రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ కమలానగర్ వరకు ఎఫ్ ఐ డి సి నిధుల నుండిరెండు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి, ఈ రహదారుల నిర్మాణ పనులు పూర్తయితే దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడనుంది

## గణితంతోనే మేధాసంపతి పెంపొందుతుంది



నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త

గణితం తోనే మేధాసంపతితోందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు సూచించారు. భారతీయ గణిత శాస్త్రవేత్తశ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం మండల స్థాయి గణిత ప్రతిభా పోటీ పరీక్షలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేసిన సందర్భంగా శ్రీనివాస రామానుజన్ బాల్యంనుండే గణితము నందు మక్కువ పెంచుకొని గణిత శాస్త్రవేత్తగా ఎదిగి గణితమేధావి గా వినుతి కెక్కారని విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని గణితంలో రాణించాలని కోరారు. ప్రతిభా పోటీపరీక్షలో ఇంగ్లీష్ మీడియం నుండి దిర్శించర్ల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఓ.పూజిత్ రెడ్డి ప్రధమ బహుమతి గెలుపొందగా టి రోహన్ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల, సిహెచ్ సౌమ్య జడ్పీహెచ్ఎస్ దాచారం లు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. తెలుగుమీడియం నుండి ప్రథమస్థానం పి వీర లక్ష్మణ్ జెడ్పిహెచ్ఎస్ మేడారం ద్వితీయస్థానం కె నతన్య జడ్పిహెచ్ఎస్ చింతకుంట్ల గెలుచుకోగా బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో గణితోపాధ్యాయులు కట్టా వెంకటేశ్వరరావు కొణతం వెంకటరెడ్డి, అన్నపూర్ణ, టిఎల్ నరసింహారావు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి డి శ్రీనివాస్ గోవింద్ దృశ్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కి సన్మానం



హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 20 , ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి ని అమరవరం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆద్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో శనివారం ఘనంగా సన్మానించారు . ఈ సంధర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటితో గెలిచిన సర్పంచ్ లు గ్రామస్తుల సమస్యల్ని పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ది చేయాలని సూచించారు . కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఉస్తెల గురువారెడ్డి, ప్రస్తుత సర్పంచ్ కర్నాటి శిరీష వీరనాగిరెడ్డి , ఉస్తెల శ్రీనివాసరెడ్డి , కదిర సైదిరెడ్డి , సింగతల వెంకట్ రెడ్డి ,సాతులూరి పెద్ద నర్సి రెడ్డి ,జిట్టబోయిన వెంకన్న పాల్గొన్నారు .




రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి బదిలీ హుజుర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహన్ ను సికింద్రాబాద్ లోని జ్యుడిషియల్ అకాడమీకి బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రిజిస్టార్ జనరల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 22వ తేదీన బదిలీ చేయబడిన స్థానం నుండి రిలీవ్ కావలసిందిగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరుని పల్లకీ సేవలు



మేళ్ళచెరువుడిసెంబర్ 20 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరాకాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ 5వ రోజు కార్యక్రమాలలో భాగంగా పల్లకీసేవలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరనభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 5వ పాశురగానం, పఠనం, కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం లో ధనుర్మాస పూజలు

నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శనివారం 5వ రోజు ధనుర్మాస పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వేద మంత్రాలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ, వేద పండితులు నరసింహల ఆధ్వర్యంలో వేకువ జామున విశ్వేక్సన పూజ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఐదవ తిరుప్పావై పాశురాన్ని పఠించారు, మహిళలు లలిత సహస్ర పారాయణన్ని పఠించారుఆలయంలో ఉదయం, సాయంకాలం అత్యధిక సంఖ్యలో మహిళలు భక్తులు హాజరవుతుండడంతో ఆలయం ధనుర్మాస శోభతో విరాజిల్లుతుంది, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ మధుసూదన్, రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, పొనుగోటి జంగారావు,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ఉప్పల కృపాకర్ తాటికొండ వెంకటరెడ్డి, తదితరులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు

## మట్టపల్లి హుండీ లెక్కింపు.

మఠంపల్లి. డిసెంబర్ 20 ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం శనివారం లెక్కించారు 101 రోజులకు గాను ప్రధాన హుండీ ద్వారా15,25,604 రూపాయలు అన్నదాన హుండీ ద్వారా 1,09,460 రూపాయలు మొత్తం 16,35,064 రూపాయలు కానుకల రూపంలో భక్తులు సమర్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్యనిర్వహణాధికారి ని బి. జ్యోతి తెలిపారు హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా దేవాదాయ శాఖ సూపరిండెంట్ ఎం వెంకటలక్ష్మి వ్యవహరించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సంఘం సభ్యులు దేవస్థాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యం ఎప్పుడు ఉన్నతంగానే ఉండాలి

రాజాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



రాజాపేట మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారిని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ లక్ష్యాన్ని ఎప్పుడూ కూడా ఉన్నతంగా నిర్దేశించుకోవాలని అందరి జీవితంలో గణితం ఒక భాగమని గణితంలో నైపుణ్యం సంపాదిస్తే మిగిలిన అన్ని విషయాల్లో కూడా ముందంజలో ఉంటారని విద్యార్థి యొక్క చురుకుదనానికి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధన విషయంలో గణిత విద్యార్థి ఎప్పుడు ముందుంటారన్నారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతి ఒక్కరు చక్కటి ప్రతిభ కనబరచారని వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత టాలెంట్ టెస్ట్ హాజరైన విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తద్క రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వార్షిక పరీక్షల అతి దగ్గరగా ఉన్నందువల్ల సమయం వృధా చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు అమరేందర్, కనకయ్య బహుమతులను స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల గణిత ఫోరం అధ్యక్షులు రాంప్రసాద్, గణిత ఉపాధ్యాయులు ప్రభాకర్ , పరమేష్ ,గణేష్ సత్తిరెడ్డి కనకయ్య, రమేష్ , సునీత, అమృతం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంపత్ జన్మదిన వేడుకలు



ఆలేరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన సంఘమిత్ర సేవా సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, బండ అశ్వినికి పై చదువుల కోసం రూ.25,000/ ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల సంపత్ మాట్లాడుతూ, సంఘమిత్ర సేవా సంస్థ విద్య, ఉపాధి, వైద్యం రంగాలలో సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం సంఘమిత్ర జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తునికి దశరథ, ఎగ్గిడి సంపత్, బందెల సుభాష్,వడ్డెమన్ నరేందర్, భాను ప్రకాష్,పల్లె మహేష్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధానంలో మహా గణపతి హోమం

మోటకొండూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



వంగపల్లి కేంద్రంలోని శ్రీరామ లింగేశ్వర దేవాలయం లో అయ్యప్ప స్వామి సన్నిధానంలో గురు స్వామి భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో శబరిమల యాత్ర లో భాగంగా స్వాములు శనివారం మహా గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ గురుస్వామి, బచ్చా శ్రీశైలం గురు స్వామి, దయ్యాల పాండు గురు స్వామి, సిరబోయిన వెంకట్ గురుస్వామి, బాల్ల నరసింహ గురుస్వామి, రేగు చంద్రశేఖర్ గురు స్వామి, రేగు ప్రభాకర్ స్వామి,బాల్ల మధు స్వామి, రేగు అశోక్ స్వామి, సన్నిధానంలోని అయ్యప్ప స్వాము లు గ్రామ పెద్దలు, భక్తులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు మనవడి అన్నప్రాసన...





యాదగిరిగుట్ట డిసెంబర్ 20 ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు మనవడు ధ్రువన్ అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాధవరపు కృష్ణారావు కూతురు శ్రీలత అల్లుడు విదిత్ రావు కుటుంబ సభ్యులు బంధువులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో అర్చకులు మంత్రోచ్ఛారణలు చేయగా అన్నప్రాసన కార్యక్రమం జరిగింది స్వామివారి ప్రసాదం మొదటగా ఎమ్మెల్యే మనవడు ధ్రువన్ అన్నప్రాసన జరిగింది. అర్చకులు ఆశీర్వదించారు. అంతకుముందు ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావుతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు శ్రీ స్వామివారిని దర్శనం చేసుకోగా అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం మంటపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి రాజన్ బాబు స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## యూరియా పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి



ఆలేరు, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):

రైతులకు ఎరువులు, ముఖ్యంగా యూరియా పంపిణీ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్, వి.ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ అవగాహన సదస్సులో మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీ నుండి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని, అదే తేదీ నుండి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని తెలిపారు. రైతులు ఈ యాప్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. గ్రామాల్లోని ప్రతి రైతుకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని పరిపాలన అధికారులు, రెవెన్యూ సిబ్బంది వివరించాలని సూచించారు.అదేవిధంగా మండలంలోని 10 ఎరువుల దుకాణాలకు వాలంటరీలుగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులను నియమించారు. ఈ వాలంటీర్లు దుకాణాలకు వచ్చే రైతులకు యాప్ వినియోగంలో సహకరించి, యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ



రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

దూది వెంకటాపురం గ్రామంలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని సామూహికంగా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అయ్యప్ప మాల ధారణ స్వాములు సమిష్టి మహా పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి వారి ఈ అభిషేకాలు, అలంకరణ అనంతరం పూజా కార్యక్రమాలు భజన లు,సంకీర్తనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముందుగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 18 మెట్లపై జ్యోతి వెలిగించడం పల్లకి సేవ తీర్థ ప్రసాద వికరణ సామూహిక అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి. గ్రామంలో స్వామివారి శరణు ఘోషతో మార్మోగింది. ప్రజల సంక్షేమం ఆరోగ్యం గ్రామ అభివృద్ధి కోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప మాల ధారణ స్వాములు తెలిపారు




## నమిలలో ముగ్గురి మృతికి బీజేపీ నేతల సంతాపం



రాజాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

రాజపేట మండలం నెమల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . ముగ్గురు బిజెపి కార్యకర్తలు ఒకే రోజు బిజెపి కుటుంబ సభ్యులు కోల్పోయారు. అనారోగ్యంతో మోత్కుపల్లి బాలకిషన్ మరణ వార్త విన్న తండ్రి మోత్కుపల్లి ఐలయ్య గుండెపోటుతో మృతి చెందారు. మరో కార్యకర్త తండ్రి మాజీ ఉపసర్పంచ్ పోతర్ల లక్ష్మీ నరసయ్య మరణించారు. ముగ్గురి మృతదేహాల పైన పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాజపేట సర్పంచ్ కోయ మధు, నెమల ఉప సర్పంచ్ శివ, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మంగు నర్సింగ్ రావు, వార్డ్ మెంబర్లు మృతుల కుటుంబాలను పరామర్శించారు .

## సర్పంచిలను సన్మానించిన ఆర్యవైశ్యులు



రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం ఆర్య వైశ్యులు సర్పంచిలుగా ఎన్నికైన రఘునాథ్ పురం పల్లె సంతోష్, యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి సర్పంచి భోగ లక్ష్మీనారాయణ లను రఘునాథపురం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ భవనంలో సత్కరించారు. సంఘ భవనానికి ఆహ్వానించి చేనేత శాలువాతుల సత్కరించారు. అంతకుముందు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సర్పంచిలు పల్లె సంతోష్, లక్ష్మీనారాయణలు ప్రారంభించారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు అభినందనీయమని సర్పంచ్ లు కొనియాడారు.

## కట్టంగూర్ లో ప్రతీక్ రెడ్డి వర్ధంతి వేడుకలు

కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలో రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి ఈదయ్య, అంతటి గోపాల్, మీల వేణు, మాజీ వార్డు సభ్యులు కాపుగండ్ గోపి, ఉట్కూరు శీను, మద్దెల వెంకన్న వార్డు సభ్యులు ఏకుల సైదులు, పుల్కరం శీను మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని ఖండిస్తున్నాం

**తుంగతుర్తి. డిసెంబర్ 20. ప్రభాత వాక్తేన్ద్ర లో**

బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాది హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గాంధీ పేరును ఏ కారణం లేకుండా తొలగించిన కేంద్రం ఈ పథకాన్ని ఎత్తి వేయాలనే ఆలోచన ఏమైనా ఉన్నదా అని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాల పేర్లను మారస్తూ కాలం గడుపుతున్నాయని అన్నారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది పేర్లు మార్చమని కాదు.ప్రజల యొక్క జీవన పరిస్థితులను మెరుగుపర్చమని అన్నారు. ఎన్నో గొప్ప గొప్ప వాగ్దానాలు చెప్పి అధికారం లోకి వచ్చిన ర్నాష్ట లో కాంగ్రెస్, కేన్ద్ర లో బిజెపి పార్టీలు అధికారం లోకి వచ్చాయని. ఆతరువాత అవన్ని మరిచిపోయి ప్రజల యొక్క



జీవితాలతో చెలగాట మాడుతున్నాయని అన్నారు. అందులో భాగంగానే పథకాల పేర్ల మార్పిడి కార్యక్రమాలతో కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశం లో దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాణం ముందే పునాది త్రాగు నీటికి పరిష్కారం

**నూతనకల్.. డిసెంబర్ 20 ప్రభాతవార్త.**

.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ అమలు చేసి చూపించాడు మండల పరిధిలోని బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు గల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చాడు. అదే మాట ప్రకారం సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయకముందే త్రాగునీటి సమస్యను తొలగించడానికి అపర భగీరథుడై తన సొంత నిధులతో బోరు వేయించి మాట నిలబెట్టుకున్నాడు.ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు



సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి పని చేస్తారని మరోసారి నిరూపించారని గ్రామస్తులు వారిని ప్రశంసించారు.తమ దాహార్తిని తీర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప్పుల మల్లయ్య దశదినకర్మకు హాజరైన నాయకులు.

**.నూతనకల్.. డిసెంబర్ 20 ప్రభాతవార్త.**

.మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పుల మల్లయ్య ఇటీవల మృతిచెందగా శనివారం వారి దశదిన కర్మకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ మల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, సర్పంచులు మహేశ్వరం



మల్లికార్జున్,సురకంటి లావణ్య మధు,నాయకులు చూడి లింగారెడ్డి,కొచ్చర్ల బాబు,ఉప్పుల వీరు యాదవ్,మన్యం రమేష్, సైదులు సత్యనారాయ ణ,జటంగి శ్రీశైలం,యాదగిరి,చిరంజీవి, లింగయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ మేడి సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 20 (ప్రభాత వార్త)**



: అర్వపల్లి గ్రామ 5వ వార్డు సభ్యుడు మేడి సంపత్ తండ్రి, విశ్రాంత వైద్య ఉద్యోగి మేడి బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీను ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మూసి చైర్మన్ అలువాల వెంకటస్వామి మేడి సంపత్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, సంతోష్, మేకల సంతు, వార్డు సభ్యులు లింగంపల్లి సైదులు, నోముల కార్తీక్‌తో పాటు ముఖ్య నాయకులు మధు చారి, కొప్పోజు కిరణ్, వెంకన్న, అనిల్, వేణుగోపాల్, ఉమేష్, నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సంకినేని.

**.నూతనకల్.. డిసెంబర్ 20 ప్రభాతవార్త..**



మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తండ్రి మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ శాసన సభ్యులు,బిజెపి జాతీయ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు శనివారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్క కొమురయ్య యాదవ్,మాతంగి వెంకన్న, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,బాణాల చంద్రారెడ్డి,బత్తిని లింగయ్య, మొగుళ్ల వెంకన్న, క్రాంతి, విజయేందర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల నుప్రశాంతంగా జరుపుకోవాలి

**తుంగతుర్తి. డిసెంబర్ 20. ప్రభాతవా**



తహశీల్దార్ దయానందం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కారా ్యలయంలో నియో జకవ ర్గంలోని పాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లా డుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటుందన్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో క్రైస్తవ మతపెద్దలు, పాస్టర్లు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

**మోతె, డిసెంబర్ 20 ప్రభాత వార్త.**



.కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు ఆదివారం కోదాడ పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.కావున మోతె మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన ప్రజాప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గణిత ప్రతిభ పోటీలు

**మోతె.. డిసెంబర్ 21 ప్రభాత వార్త..**



శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల కోటేశ్వరరావు, మోతె మండల అధ్యక్షులు సుధీర్, గణిత ఉపాధ్యాయులు జి.వి. నరసింహారావు, మోతిలాల్, ఉప్పయ్య, రజిని ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక అదాలత్ ను సద్వినియం చేసుకోవాలి

**నాగారం డిసెంబర్ 20 ప్రభాతవార్త.**

జాతీయ మెగా లోక అదాలకు కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం సిఐ నాగేశ్వరరావు అన్నారు శనివారం నాగారం మండల కేంద్రంలో స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని క్రిమినల్ కేసులు బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ కేసులు అవకాశం ఉన్నవారు రాజీపడి సమస్యలను పరిష్కరించుకొని కేసులను తొలగించుకోవాలని సూచించారు కక్షతో కోర్టుల చుట్టూ తిరగవద్దని విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత.

**.నూతనకల్.. డిసెంబర్ 20 ప్రభాత వార్త..**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు పాల్వాయి విజయ్ తండ్రి ముత్తయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి ఎల్లయ్య,నూతన ఉప సర్పంచ్ పాల్వాయి నాగేష్,కట్ట శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి ఎల్లయ్య, గంగాదారి పిచ్చయ్య,మిరియాల ఎల్లయ్య,చిరంజీవి,సతీష్, వెంకటాచారి,సురేష్,సైదులు,గిరి, వినోదు,నాగరాజు,అజయ్,దినేష్, మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి

**అడ్డగూడూరు, డిసెంబర్ 20 ప్రభాత వార్త:**
యూరియా బుకింగ్ మొబైల్ యాప్ నేటి నుండి అందుబాటులోకి రానున్నట్లు అడ్డగూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి పాండురంగాచారి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాల్సిన పలు అంశాలపై ఏఈవోలకు, జీపీవోలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. యాప్‌లో రైతులు ముందుగా తమ పట్టా పాసుపుస్తకం నంబర్‌ను నమోదు చేయాలి. నమోదు అనంతరం రైతు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీని ఎంటర్ చేసిన తర్వాత నీరు పంట వివరాలు, సాగు విస్తీర్ణం నమోదు చేసి యూరియా బుకింగ్ చేసుకోవచ్చని వివరించారు. మండల పరిధిలోని రైతులకు ఎరువుల దుకాణాల వద్ద రైతులకు ఇబ్బందులు



తలెత్తకుండా ప్రతి ఫెర్టిలైజర్ షాప్‌కు ఏఈవో, పంచాయతీ కార్యదర్శి, జీపిఓ ఏఎస్ఓలను నియమించడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, శేషగిరిరావు ఎంపీడీవో శంకరయ్య, ఏఈవోలు, జీపివోలు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## రైతులకు ఫెర్టిలైజర్ యాప్ ఎంతో ఉపయోగం

**బీబీనగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**
రైతులకు ఫెర్టిలైజర్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. పద్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ యాప్ ద్వారా ఎంత యూరియా అవసరమున్నదో తెలియజేసి, ఆ తర్వాత యూరియాను పొందవచ్చని, 24 గంటల లోపు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 22వ తేదీ నుండి ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని, రైతులు ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా పంపిణీ పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. రైతులు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి ఇబ్బందులు పడకుండా ఈ యాప్ ద్వారా ఎకరాకు మూడు బస్తాలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ పై మండల వ్యవసాయ కార్యాలయం తో పాటు రైతు వేదికల వద్ద ఫెర్టిలైజర్ దుకాణాల వద్ద అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు ఉమామహేశ్వరి, సునీత, ఉదయ్ కిరణ్, అనూష తదితరులు ఉన్నారు.



## ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి నవ దంపతులు మృతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తురైలు నుంచి జారిపడి నవదంపతులు మృతితెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. వంగపల్లి-ఆలేరు రైల్వే మార్గంలో గురువారం అర్ధరాత్రి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి నవదంపతులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల కథనం ప్రకారం, వంగపల్లి రైల్వే స్టేషన్ దాటిన అనంతరం రైలు ప్రయాణిస్తున్న సమయంలో డోర్ వద్ద నిలబడి ఉన్న దంపతులు సమతుల్యత కోల్పోయి కింద పడిపోయారు. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామానికి చెందిన కోరాడ సింహాచలం (25)గా, అదే జిల్లా అంకవరం గ్రామానికి చెందిన భవాని (19)గా గుర్తించారు. వీరిద్దరూ రెండు నెలల క్రితమే వివాహం చేసుకున్నట్లు సమాచారం. సింహాచలం హైదరాబాద్ శివారులోని ఓ రసాయన పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. విజయవాడలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు



సికింద్రాబాద్ నుంచి గురువారం రాత్రి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం ప్రారంభించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి సొంత గ్రామాలకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నవదంపతుల అకాల మరణంతో గ్రామాల్లో శోకసంద్రం అలుముకుంది.

## రాజీ పడి రాజమార్గంలో జీవించాలి



**భువనగిరి రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త:**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న లోక్ అదాలతో అత్యధిక కేసులు పరిష్కరించే విధంగా అధికారులు, కక్షి దారులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో న్యాయమూర్తులు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా అత్యధిక కేసులు పరిష్కారానికి తీసుకుంటున్నటువంటి చర్యలపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు, న్యాయవాదులు, ఎ పి పి ఓ లు సహకరించి రాజీ పడదగు కేసులును పరిష్కరించటానికి ప్రత్యేక చొరవ చూపాలని, కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వోగ సద్వినియోగం చేసుకొని రాజీపడి రాజమార్గంలో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులను ఎమ్మెల్యే పరామర్శ

**గుండాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**
మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన, ఓటమిపాలైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి కలుసుకుని ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో ఓడిపోవడం తాత్కాలికమేనని, దాన్ని గెలుపుగా భావిస్తూ గ్రామాభివృద్ధిలో ముందుండాలని అభ్యర్థులకు సూచించారు. గెలిచిన వారితో పాటు ఓడిపోయిన అభ్యర్థులు కూడా సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో ఓడిపోయిన అభ్యర్థులకూ సముచిత పాత్ర ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అభ్యర్థులు ఎందుకు ఓటమిపాలయ్యారో, ఎక్కడ లోపాలు జరిగాయో బీర్ల ఐలయ్య వివరంగా తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి



పరిస్థితులు పునరావృతం కాకుండా రాజకీయంగా బలపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టే పనుల్లో అందరికీ భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. గుండాల మండలంలోని ఆనంతారం, సుద్దాల, వెల్మజాల, పాచిల్ల, తుర్కలాశాపురం, పెద్దపడిశాల, మసాన్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులుఅండెంసంజీవరెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, ఏలూరి రామిరెడ్డి, ద్యాప కృష్ణారెడ్డి, పొడిచెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి అధికారం

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**
రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి టిఆర్ఎస్ పార్టీకి అధికారం అప్పగిస్తారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం హాలియాలోని లక్ష్మీ నరసింహా గార్డెన్స్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కారు గుర్తు లేకుండానే 40 శాతానికి పైగా సర్పంచ్లను గెలుచుకున్నామని వచ్చే ఎన్నికలు పార్టీ గుర్తుతో జరిగేవి కాబట్టి కాంగ్రెస్ పార్టీని కారు తొక్కుకుంటూ పోతుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గడిచిన రెండు సంవత్సరాలలో మేము అధికారంలో ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన పనులే తప్ప ఒక్క అభివృద్ధి పనికి కూడా కొత్తగా శంకుస్థాపన చేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు భయం పట్టుకున్నదని అక్రమ కేసులతో ఎన్ని రోజులు పాలన కొనసాగించలేరని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. అనంతరం నూతన సర్పంచ్లను ఉపసర్పంచ్లను వార్డు మెంబర్లను శాలువాలు పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు హాలియా రామాలయం నుండి లక్ష్మీ నరసింహా గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:**
సన్న వడ్లకు బోనస్ 500 రూపాయలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులకు బోనస్ విడుదల చేసినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఓబిసి మండలాధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, నకిరేకంటి సైదులు మాదిగ, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కట్ట రాకేష్, వెంకట్ రెడ్డి, ఎడవల్లి రంజిత్, జూపల్లి కోటేష్, పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి లక్ష్యం పనిచేయాలి

## సిపిఐ సర్పంచుల అభినందన సభలో గోదా శ్రీరాములు.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 20,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ తరుపున పోటీచేసిన ధర్మారెడ్డి గూడెం సర్పంచ్ కొల్లూరి రాజయ్య,మర్రిగూడెం సర్పంచ్ బోదాస్ స్వప్న జగన్ గెలుపొందిన సందర్భంగా వారి ఇరువురికి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు అభినందన సభ నిర్వహించి ఘనంగా పూలమాలలతో శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గెలుపొందినటువంటి ఇరువురు సర్పంచులు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని, ఆదర్శమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని,మంచి



సర్పంచులుగా పాలన కొనసాగించి ప్రజలలో మంచి గుర్తింపు తీసుకొచ్చుకోవాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్స వాలు జరుగుతున్నటువంటి సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలో ఇద్దరు సర్పంచులు గెలవడం సంతోషమని అన్నారు.ఈ అభినందన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మాజీ ఎంపీపీ దడిగ ఇస్తారీ, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సి పల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సుబ్బూరి నర్స య్య,పేరబోయిన బంగారి,మీసాల దాసు,రాయగిరి బాలకృష్ణ, గోపగాని రాజు,ఆరే పుష్ప ,మునుకుంట్ల నరసమ్మ, బోధసు స్వామి,కోకల రవీందర్,గుండు వెంకటేష్, ముక్కెర్ల పెంటయ్య,పబ్బాల స్వామి,అనంతుల నరసింహ, నమిల సంజీవ,రేఖల మల్లు స్వామి,పాకాలపాటి రాజు, కళ్లెం సిద్దులు,ఆర్టీసీ యాదగిరి తుమ్మల ఇస్తారి,కంబాల వెంకటేష్,స్వామి,కంబాల యాదయ్య,నాతగాని కిష్టమ్మ,నేరేటి లక్ష్మి, మద్దూరి భాగ్యమ్మ,అంజమ్మ లక్ష్మయ్య,బిక్షపతి ఇరువురి సర్పంచులు,ఆటో కార్మిక సంఘం, టాంగా కార్మిక సంఘం,భగత్ సింగ్ యూత్ మున్సి పల్ కార్మిక సంఘం, ఉంగరాల సంఘం,చిన్న వ్యాపారుల సంఘం,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్లు ఘనంగా సన్మానించారు.

# దేవస్థాన సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ఏర్పాటు.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 20,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థాన సిబ్బంది కి హాజరు వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే లక్ష్యంతో, దేవస్థానంలో నిళీళీలి బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ను అమలు చేయడం జరిగింది. ఈ నూతన విధానం ద్వారా సిబ్బంది హాజరు నమోదులో స్పష్టతతో పాటు నియమితత్వం మరింత బలోపేతం కానుంది. ఈ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా దేవస్థాన సిబ్బంది హాజరు నిర్వహణ పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగనుంది. ప్రతి సిబ్బంది యొక్క హాజరు వివరములు రియల్‌టైమ్‌లో నమోదు చేయబడుతూ, నిమిషాల వ్యవధిలోనే మొబైల్ యాప్ ద్వారా తక్షణమే పొందగలిగే సౌకర్యం ఈ వ్యవస్థలో అందుబాటులో ఉంది. దీనివల్ల హాజరు పర్యవేక్షణ మరింత సులభంగా, వేగవంతంగా నిర్వహించగలగడం సాధ్యమవుతుంది. ఈ నూతన వ్యవస్థ అమలుతో సిబ్బంది హాజరు



వివరములు పూర్తిగా పారదర్శకంగా ఉండటంతో పాటు, మానవ తప్పిదాలకు అవకాశం గణనీయంగా తగ్గి, హాజరు నిర్వహణలో నమ్మకత పెరుగుతుంది. తద్వారా దేవస్థాన పరిపాలనా వ్యవస్థలో సమర్థత, బాధ్యతాభావం, క్రమశిక్షణ మరింత మెరుగుపడనున్నాయి. అదేవిధంగా, ఈ డిజిటల్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా దేవస్థాన పాలనలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించనుండగా, ఆధునిక, స్మార్ట్ పాలన దిశగా దేవస్థానం మరో కీలక ముందడుగు వేసినట్లుగా తెలియజేయబడుతుంది. ఈ సందర్భంగా, దేవస్థాన ఈఓ ఎస్. వెంకటరావు బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌లో సిబ్బంది వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. సిబ్బంది పేర్లు, హోదాలు, విభాగాలు, మొబైల్ నంబర్లు తదితర వివరాలు సరిగ్గా నమోదు అవుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి ప్రతి సిబ్బంది వివరాలు పూర్తిగా, ఖచ్చితంగా ఎలాంటి తప్పులులేకుండా నమోదు చేయబడేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, బయోమెట్రిక్ హాజరు నమోదు ప్రతిరోజూ క్రమబద్ధంగా జరిగేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఈ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌ను వినియోగించి, హాజరు నమోదు విషయంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని వారు స్పష్టమైన మార్గనిర్దేశాలు జారీ చేశారు. దేవస్థానంలో ఏర్పాటు చేసిన ఇట్టి బయోమెట్రిక్ యంత్రాలను హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ కాంట్రాక్టర్స్ సంస్థ వారు విరాళంగా అందజేశారు.

# భూపాలపల్లి లో స్వామి వారి కళ్యాణ మహోత్సవం.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 20,ప్రభాతవర్త:**

యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా, దేవస్థానం సనాతన ధర్మం యొక్క మహత్తును, హిందూ ఆచారాలు,సంప్రదాయాలను, భక్తి తత్వాన్ని ప్రజలలో మరింత లోతుగా నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రచార రథం ద్వారా వివిధ గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తోంది. ఈ ప్రచార రథం ద్వారా శ్రీ స్వామి వారి విశిష్టత, ధార్మిక సందేశాలు, భక్తి గీతాలు,ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో ధార్మిక చైతన్యం పెంపొందించబడుతోంది.ఈ క్రమంలో శనివారం భూపాలపల్లిలో యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్స వం అత్యంత వైభవంగా , భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. వేదోక్త విధానాలు, ఆగమ శాస్త్రోక్త నియమాలను అనుసరించి, మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణలు, సంప్రదాయ ఆచారాలతో ఈ కళ్యాణ మహోత్స వాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భూపాలపల్లి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై



స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని, కళ్యాణ మహోత్స వంలో పాల్గొని స్వామి వారి అపార కృపాశీస్సులను పొందారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు, కార్యక్రమం ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించ బడింది. యాదాద్రి దేవస్థానానికి చెందిన అర్చక స్వాములు, వేద పండితులు, సిబ్బంది సమన్వయంతో, శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. ఇట్టి కళ్యాణ నిర్వహణకు దేవస్థానము ద్వారా పి. నవీన్ సహాయ కార్యనిర్వహనధికారి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐఎఎస్, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరై



స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భూపాలపల్లిలో జరుగుచున్న శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్స వమునకు సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంపై స్థానిక భక్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, దేవస్థానం చేపడుతున్న ధార్మిక సేవలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని ప్రాంతాలలో ప్రచార రథం ద్వారా స్వామి వారి కళ్యాణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈఓ ఎస్. వెంకట్రావ్ తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై సస్పెన్షన్ వేటు



**తుర్కపల్లి, డిసెంబర్ 20 ప్రభాత వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై మూడు సంవత్సరాల పాటు సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసే ఇతర పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. సస్పెండ్ చేసిన వారిలో మాదాపూర్ గ్రామానికి చెందిన కొమ్మిరి శెట్టి నరసింహులు ,పంది ఉపేందర్ ,చిన్న లక్ష్మాపూర్ కు చెందిన మేడిపల్లి ఆగభూషి, పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి, రేఖల పోచయ్య, ధర్మారం కు చెందిన మహమ్మద్ అసాద్ బేగ్, తుర్కపల్లి కి చెందిన పసుల సత్యనారాయణ లను సస్పెండ్ చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని క్రమశిక్షణ తప్పితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు అయినాల మహేందర్ రెడ్డి, పనిగట్ల సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు

# ప్రతీక్ రెడ్డి స్మృతిలో రక్తదాన శిబిరం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20**

రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి జిల్లా ప్రజలందరికీ అభిమాన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ప్రారంభించి మాట్లాడారు. ముందుగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రక్తదానం జీవన దానం ప్రతి ఒక్కరూ ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం తమ బాధ్యతగా అలవర్చుకోవాలని అన్నారు. దీనితో నలుగురికి ఉపయోగపడడమే కాక మన ఆరోగ్యం కూడా ఎంతగానో బాగుంటుందని ఆయన అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధి కి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరు కూడా చదువుకు దూరం కాకూడదని ఎంతటి పై చదువులైనా తానే అండగా నిలబడి చదివిస్తున్న గొప్ప నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని ఆయన కొనియాడారు. ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని కూర్చోవడానికి వసతులు కల్పించి తమ సేవ గుణాన్ని చాటుకున్నారని అన్నారు. ఏ విద్యార్థి కూడా ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కావద్దని తానే స్వయంగా వారి చేరదీసి చదివిస్తూ వారిలోనే తమ కుమారుని చూసుకుంటూ ఉన్నారని అన్నారు. ప్రతీక్ రెడ్డి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. ఎక్కడైనా అనాథ విద్యార్థులు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థులు ఫౌండేషన్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినందుకు వారందరికీ బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు,జిల్లా నాయకులు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలువుదీరనున్న కొత్త పాలక వర్గాలు

### .గ్రామ పంచాయతీలలో రేపే ప్రమాణ స్వీకారం

మోతె డిసెంబరు 21 ప్రభాత వార్త.




.గ్రామపంచాయతీ లలో నూతనంగా ఎన్నికైన కొత్త సర్పంచ్ లు, వార్డు సభ్యులు రేపు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు . దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. 2024 ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనకు ముగింపు పలకనున్నారు . నూతనంగా ఎన్నికైన సభ్యులతో ఈనెల 20 నే ప్రమాణ స్వీకారం చేయించి పగ్గాలు అప్పగించాలని ముందుగానే భావించారు.కానీ అనివార్య కారణాల వల్ల ప్రభుత్వం మరో రెండు రోజులు పొడిగించింది. ఈ నేపథ్యంలో పంచాయతీలలో పాలక వర్గాలపై ఆశలు, అంచనాలు పెరిగాయి. అందుబాటులో ఉండే ఆర్థిక వనరులపై సర్వత్రా గ్రామాల్లో చర్చ జరుగుతోంది.

**ఆర్థిక సంఘం నిధులు**

పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకుకేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తోంది. ముఖ్యంగా 15 వ ఆర్థిక సంఘం ద్వారా ఒక వ్యక్తికి నెలకు సగటున రూ.80 90 చొప్పున కేటాయిస్తోంది. మూడు నెలలకు ఒకసారి, ఏడాదికి నాలుగు విడతలుగా పంచాయతీ ఖాతాలో జమ అవుతాయి.గ్రామ పంచాయతీ జనాభా ప్రాతిపదికన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు ఇవ్వాల్సి ఉంటుంది. కొన్నేళ్లుగా ఇవి విడుదల కావడం లేదు. దీనికి బదులుగా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలను చెల్లిస్తోంది.

**సొంత ఆదాయ మార్గాలపై దృష్టి.**

.గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు, కొత్త గృహాల నిర్మాణ అనుమతి రుసుములు, వారపు సంతల వేలం వంటి తదితర మార్గాల ద్వారా సొంతంగా ఆదాయాన్ని సమకూర్చు కోవచ్చు. ఈ నిధులు పెంచుకోవడానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాల్సి ఉంటుంది. పంచాయతీ సొంత ఆదాయాలు, ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే కొంతభాగం ను సాధారణ నిధులుగా పరిగణిస్తారు. గ్రామంలో అత్యవసర అవసరాలు, చిన్నపాటి మరమ్మతులు, పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి పంచాయతీ నిర్ణయానుసారం ఈ నిధులు వినియోగించుకోవచ్చు. ఖర్చులన్నీ బడ్జెట్ ఆమోదం గ్రామసభ అనుమతి, ఆడిట్ నిబంధనలకు లోబడి ఉండాల్సి ఉంటుంది.

**ఉపాధిహామీ పథకం పనులకు ప్రత్యేక నిధులు**

గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన ఉపాధిహామీ పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు కూలీలు చేసే పనులకు 60శాతం, మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో 40 శాతం నిధులు వస్తాయి. వీటితోనే గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తారు.

# కంటి ఆసుపత్రులపై మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక దాడులు

ఎంబీబీఎస్ వైద్యులు, ఆప్టోమేట్రీ టెక్నీషియన్లచే కంటి శస్త్ర చికిత్సలు చేయడం పై విస్మయం

.. అర్హతకు మించి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ ఎం పి లపై కేసుల నమోదు.

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త






మిర్యాలగూడలో నిర్వహిస్తున్న ప్రైవేట్ కంటి ఆసుపత్రులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం శనివారం ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో విస్తు పోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఎంబీబీఎస్ చదివిన వారు, ఆప్టోమేట్రీ టెక్నీషియన్లు కంటి శస్త్ర చికిత్సలు చేయడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. మిషన్ మిర్యాలగూడ ఎగైనెస్ట్ క్వాకరీ లో భాగంగా మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా. వి. నరేష్ కుమార్, డా. కె. రవి కుమార్, డా. జె. శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్‌ల బృందం తనిఖీల అనంతరం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర (ఎస్ వి) కంటి హాస్పిటల్, శ్రీ మహాలక్ష్మి శ్రీ కంటి హాస్పిటల్, అన్నపూర్ణ నేత్రాలయం, యశస్వి కంటి హాస్పిటల్, షాలిని ఐ క్లినిక్, రఫా విజన్ కేర్ సెంటర్, శివ సాయి కంటి హాస్పిటల్ సహా మొత్తం 8 ఆసుపత్రులను పరిశీలించినట్లు తెలిపారు. ఏ ఒక్క కంటి ఆసుపత్రిలో కూడా అర్హతగల కంటి వైద్య నిపుణులు లేనట్లు పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి కంటి వైద్య నిపుణుల పేర్లతో అనుమతులు పొందినట్లు గుర్తించామన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వైద్య నిపుణుల పేర్లను ప్రదర్శిస్తూ అప్తాల్మాలజీ, ఆప్టోమెట్రీ టెక్నీషియన్లే వైద్యులుగా చెలామణి అవుతూ అర్హతకు మించి మెడిసిన్ రాసి ఆపరేషన్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి, షాలిని కంటి ఆసుపత్రులలోఎంబీబీఎస్ మాత్రమే చదివిన ఎం. భరత్ భూషన్, డా. కె. వెంకటేశ్వర్లు తాము ఎంఎస్ (ఆఫ్తాల్మాలజీ) చేసినట్లు తప్పుడు వివరాలు ప్రదర్శించడం పట్ల వారికి నోటీసులు జారీ చేశామన్నారు. అదేవిదంగా కోమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు నకిలీ వైద్యుడు ఎ. కోటేశ్వర్ రావు ఎటువంటి అర్హతలు లేకుండానే తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో బెడ్లు ఏర్పాటు చేసి, ఇష్టానుసారంగా యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలింది. మరో నకిలీ వైద్యుడుఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు మునీర్ తనిఖీ విషయం తెలిసి పరారైనట్లు పేర్కొన్నారు. వీరిద్దరిపై కేసులు నమోదు చేయాలని సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉంటూ టెక్నీషియన్ల ద్వారా ఆసుపత్రులు నిర్వహిస్తున్న డా. శ్రీకుమార్, డా. ప్రభు చైతన్య, డా. అమర్, డా. బషీర్, డా. రామ శేషయ్యలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కో శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వర్ రావు, వెంకటేష్, వికాస్ కుమార్ లతో పాటు నకిలీ వైద్యుడు ఎ. కోటేశ్వర్ రావులపై ఎన్ఎంసి, టిఎంపిఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కంటి వైద్య నిపుణులు డా. శ్రీకుమార్, డా. ప్రభు చైతన్య, డా. బషీర్, డా. అమర్లకు మెడికల్ కౌన్సిల్ నుండి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నకిలీ కంటి వైద్య నిపుణులు డా. ఎం. భరత్ భూషన్, డా. కె. వెంకటేశ్వర్లులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్‌ప్రాక్టీసెస్ కమిటీ విచారణ ఆదేశాలు ఇస్తామన్నారు. అవసరమైతే వారి ఎంబీబీఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిదంగా కంటి ఆసుపత్రుల అవక తవకలపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తామన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించడం, లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని బృందం సభ్యులు హెచ్చరించారు.

# ప్రాణాలు కాపాడేందుకుచర్యలు తీసుకుంటాం

.సూర్యాపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటింటం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలు నివారణ,జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ కమిషనర్ వికాస్ రాజ్ లతో కలిసి రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లు, రవాణా శాఖ, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అధికారులతో విడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్, రవాణా, రెవిన్యూ, ఆర్ !! బి, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుంటూ జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అలాగే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 26!! మరణాలు, 9!! ప్రమాదాలను తగ్గించడం జరిగిందని వచ్చే సంవత్సరానికి సంబంధించి అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఇట్టి సమస్యను పరిష్కరించే దిశగా 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వకూడదని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు, యువకులు తెలియజేసేలా పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ బస్సులు,లారీలు రోడ్డుపై ఆపకుండా ప్రక్కన ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ,పోలీస్,రెవెన్యూ, ఆర్ అండ్ బి, హెల్త్,ఇండస్ట్రియల్, పంచాయతీరాజ్ ఇంజనీర్, వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ లాంటి శాఖలు తమ కార్యచరణ ప్రణాళికను వచ్చే సోమవారం నాటికి అందించాలని ఆదేశించారు.మాసోత్సవాల్లో భాగంగా పాఠశాలలో, రెసిడెన్షియల్ స్కూల్సులో వ్యాచరచన పోటీలు,రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని అలాగే పిల్లలకు రోడ్లు ఏ విధంగా దాటాలో అవగాహన కల్పించాలని ఆర్టీసీ బస్టాండ్లలో వారంకు ఒక కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత పై ప్రజలకు, డ్రైవర్లకు అవగాహన కల్పించాలని బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, షీట్ బెల్ట్ ధరించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే అధికారులు, అలాగే కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని,వారం రోజులు మాత్రమే గడువు ఇవ్వటం జరుగుతుందని తర్వాత ఎవరైనా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోతే వారి వాహనాలను కలెక్టరేట్లోకి అనుమతించేది లేదని హెచ్చరించారు.మండల స్థాయి లో తహసీల్దార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాదాలపై కమిటీ ఏర్పాటు చేసి బ్లాక్ స్పాట్స్ గుర్తించి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.బ్లాక్ స్పాట్ ల దగ్గర ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ



రహదారుల నుండి అనుసంధానం అయ్యే మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు,సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ అలాగే రవాణా శాఖ అధికారులు లారీ డ్రైవర్లతో, స్కూల్ బస్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించి వాహనాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూడాలని అలాగే ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డ్రైవర్లకు హెల్త్ క్యాంపు లు నిర్వహించి టి బి లాంటి అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తోపాటు మందులు ఇవ్వాలని అన్నారు.మున్సిపాలిటీలో స్కూల్ జోన్ లాంటి ప్రాంతాలలో ఆటోలు,రిక్షాలు, క్యాబ్ డ్రైవర్లకు నెమ్మిదిగా వెళ్లేలా మున్సిపల్ కమిషనర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సాండ్ టాక్సీ, మైనింగ్ వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉంటేనే రేడియం స్టికర్ అతికించాలని, పరిశ్రమలకు చెందిన వాహనాల డ్రైవర్లకు సరిపడే నిద్ర ఉండేలా డ్యూటీ లు ఇచ్చేవిధంగా యాజమాన్యం తో మాట్లాడితో చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలకి గురైన వారికి తక్షణమే చికిత్స అందించేందుకు 1.50 లక్షల రూపాయలు వారం రోజుల్లో సంబంధిత హాస్పిటల్ కు అందజేస్తుంది కాబట్టి రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులకు వెంటనే చికిత్స చేయాలని హాస్పిటల్ యాజమాన్యులను కోరారు. రాత్రి పూట పశువులు, కుక్కలు రోడ్లపై సంచరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు తగ్గిన చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.జాతీయ రహదారులపై ఏమైనా ప్రమాదాలు జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కు తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.చిన్న చిన్న భద్రత ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రాణాలను కాపాడినవారిమి అవుతామని ఇట్టి విషయాన్ని అధికారులు సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎస్పీ కే నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, పశుసంవర్ధన అధికారి శ్రీనివాసరావు, ఇండస్ట్రియల్ జిఎం సీతారాం,వెల్ఫేర్ అధికారులు శంకర్ నరసింహారావు వెల్ఫేర్ అధికారులు శంకర్, నరసింహారావు, దయానందరాణి, డీఈవో అశోక్ తదితరులు హాజరైనారు.

## సేవా గుణంతో అందరి మన్ననలు పొందాలి



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పినటువంటి విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ సేవాభావంతో అందరి మన్ననలు పొంది గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన తన శిష్యుడు కొంపల్లి సైదులు ఇటీవలి నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచిగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటిని నివారించేందుకు కృషి చేస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రజా ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న తన శిష్యుడు ఆ గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికవ్వడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణి



మోటకొండూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త;

మండలంలోని చాడ ముత్తి రెడ్డి గూడెం గ్రామాలలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు తీవ్ర మైన చలి కాలం సందర్భంగా “సర్వ్ నౌవ్ సోషల్ సంస్థ అద్యక్షులు సుప్రతిమ్, సుషాంత్ ల ఆధ్వర్యంలో 50 మంది పిల్లలకు దుప్పట్లు పంపిణి చేశారు.ఈ కార్య క్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు ఉప సర్పంచ్ లు దుప్పట్లు పంచారు. ఈ కార్యక్రమలో వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు చాడ శ్రీధర్ రెడ్డి , శ్రీనివాస్, శేఖర్, గ్రామ చర్చ్ పాస్టర్ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## 23 ఏళ్లకే వార్డు సభ్యుడుగా ఎన్నికైన దాసరి సంజయ్

కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త,



మండలంలోని మల్లారం గ్రామంలో నెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా గ్రామానికి చెందిన దాసరి సంజయ్ కుమార్ గెలుపొందారు. గ్రామంలో సర్పంచ్, నాలుగు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం కాగా మిగిలిన నాలుగు వార్డు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మూడు వార్డులు బిఆర్ఎస్ మద్దతు దారులు గెలుచుకోగా.. 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన దాసరి సంజయ్ కుమార్ ప్రత్యర్థి పై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక వార్డు మెంబర్ గానిలిచాడు. 23 ఏళ్ల సంజయ్ మండలంలోని అత్యంత పిన్న వయస్కుడైన వార్డ్ సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



గరిడేపల్లి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండల వాసవి క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కీతవారిగూడెం గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్,జనరల్ సెక్రెటరీ గా పోతుగంటి చంద్రశేఖర్,కోశాధికారి గా మేళ్లచెరువు రమేష్ లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి క్లబ్ గతంలో కంటే ఎక్కువగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పేరు ప్రతిష్టలు మరింత పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి బ్రెయిన్ డెడ్. అవయవదానం చేసిన కుటుంబ సభ్యులు

నేరేడుచర్లడిసెంబరు20 ప్రభాతవా ర్త



నేరేడుచర్ల పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు, రెడిమెడ్ దుకాణాల సంఘం ,అధ్యక్షుడు నక్క రామచంద్రయ్యకు ఈనెల 16న హైద్రాబాద్ లో ని హయత్ నగర్ సాయిబాబా గుడివద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన రామచంద్రయ్యను వెంటనే ఆపోలో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కావడంతో అపోలో ఆసుపత్రి వారు కుటుంబ సభ్యులను సంప్రదించి అవయవదానానికి ఒప్పించారు. కుటుంబ సభ్యులు అం గీకరించడంతో మరికొంత మంది జీవితాలలో వెలుగులు నింపినట్లయ్యింది. ఆయన భార్య నక్కా రమాదేవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు. ఆయన మృతి పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి సొసైటీ చైర్మన్ పేరబోయిన వీరయ్య, కొణతం సత్యనారాయణరెడ్డిలు సంతాపం వెలిబుచ్చారు.

## ఎన్ పి ఎల్ 6 లో సత్తా చాటిన డీకే వారియర్స్




నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20

నల్గొండ ప్రీమియర్ లీగ్ (ఎన్ పి ఎల్) 6 లో నార్కెట్పల్లి ఎస్సై క్రాంతి కుమార్ సారథ్యంలోని డీకే వారియర్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతిగా రూ.2,22,222/ రూపాయల నగదును గెలుచుకున్న టీం కెప్టెన్ మరియు క్రీడాకారులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో విజయాలకు ఈ విజయం నాంది కావాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణే కాదు మానసిక,శారీరక ఆరోగ్యంలో కూడా నార్కెట్పల్లి ఎస్సై సమర్థుడని పలువురు ఆయన అభిమానులు కొనియాడారు. యువతకు ఆయన ఒక స్ఫూర్తి అని అన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



మఠంపల్లి. డిసెంబర్ 20 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన విజయ్ కి సన్మానం



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త

టీజీపీఎస్సీ గ్రూప్3 ఫలితాలలో ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి న నర్సింగ్ విజయ్ కుమార్ కి పట్టణం లోని టౌన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లి కార్జున్ రావు శాలువా తో ఘనం గా సన్మానిం చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తన్నీరు మల్లికార్జు నరావు మాట్లాడుతూ యువత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాల కు ఎదిగేల కృషి చేయాలి అన్నా రు. ప్రతి విద్యార్థి నర్సింగ్ విజ య్ ను ఆదర్శంగా తీసుకొని రాణించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు కోల పూడి యోహా న్, కొత్తూరు క్రాంతికుమార్ తది తర నాయకులు పాల్గొన్నారు

## చేయూతగా నిలిచిన స్నేహం

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

గరిడేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు భార్య చనిపోయి బాధలో ఉన్న స్నేహితుని కుటుంబానికి చేయూతనందించింది స్నేహం. పక్కవారికి బాధ కలుగుతుందంటే



పట్టించుకోని ప్రస్తుత సమాజంలో మానవత్వం ఇంకా మిగిలే ఉంది అని చాటి చెప్పే విధంగా ఆ స్నేహం నిలిచింది. బాధలో ఉన్న కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ నిలిచిన స్నేహితులు విలువైన స్నేహం ఇంకా బ్రతికే ఉంది అనటానికి అద్దం పడుతుందనటంలో సందేహం లేదు. గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామంలో కష్టాల్లో ఉన్న స్నేహితుని కుటుంబాన్ని ఆదుకునేందుకు గడ్డిపల్లి హైస్కూల్లో చదివిన 2013 బ్యాచ్ ముందుకు వచ్చింది. కుదురుషాపురం గ్రామానికి చెందిన సలిగంటి భార్గవి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఆమె కుటుంబానికి అండగా నిలిచి వారి బాధను ఎంతో కొంత తీర్చేందుకు ఆమె స్నేహితులు ముందుకు వచ్చారు. అందరూ కలిసి 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భార్గవి కుటుంబానికి అందించారు. సహాయము చిన్నదైన, పెద్దదైన బాధలో ఉన్న కుటుంబానికి మేమంతా అండగా ఉన్నాం అనే హామీ ఆ కుటుంబానికి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందనే భావనతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆ స్నేహితులు పేర్కొన్నారు. స్నేహితుని కుటుంబానికి మీరు చేసిన సహాయం అందరికీ ఆదర్శంగా నిలవడమే కాక మిగిలిన వారిలో స్ఫూర్తి కలిగిస్తుందని ఆశిద్దాం.

# స్మార్ట్ ఫోన్ తో..జర భద్రం -శరీరంపై రేడియేషన్ తీవ్ర ప్రభావం.

## ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం.- జాగ్రత్తలే మేలంటున్న వైద్యులు. .నిపుణులు.

**ఏన్కూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

సెల్ ఫోన్ వాడకం అనేది నేడు విశ్వ వ్యాప్తమైపోయింది.ఎక్కడ చూసిన ఫో న్ లో దర్శనమిస్తూ నిత్యవసర వస్తువులుగా మారిపోయాయి.అవి లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేని స్థితికి వచ్చామంటే అతిశయోక్తి కాదు..ఉదయం లేచింది మొదలు..రాత్రి



నిద్రపోయే వరకు దాని తోనే కాలం గడిపేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగం ప్రజల జీవితంలో..సర్వసాధారణ మైపోయింది.ఒకప్పుడు మనిషికి కంటి నిండా..నిద్ర..కడుపు నిండితే చాలనుకునేవారు.కానీ ప్రస్తుతం పరిస్థితులకు అందుకు భిన్నంగా మారుతున్నాయి.ఆహారం లేకుం డా ఉంటారేమో కానీ..సెల్ ఫోన్ లేకుండా ప్రస్తుతం ప్రజలు ఉండలేని పరిస్థి తి.బ్యాటరీ అయిపోయినా..డేటా అయిపోయినా..తెగ ఆందోళన చెందుతూ ఏదో కోల్పోయినట్లు హడావుడి చెందుతారు.అయితే స్మార్ట్ ఫోన్ వల్ల వచ్చే లాభాలు కంటే..నష్టాలు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు..నిపుణులు..అధ్యయ నాలలో వెల్లడవుతున్నాయి.ఈ మధ్యకాలంలో స్మార్ట్ ఫోన్ లో గేమింగ్ వ్య సనం కూడా చాలా పెరిగింది.గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఇది ఎంత ప్రాణాంతకమో కూడా నిరూపితమైంది. ఉరుకుల పరుగుల జీవితం..ఇంట్లో పనులు..పిల్లల వాళ్ళ హోంవర్కులు..వీటన్నిటికీ తోడు బయటకు వె ళ్లి యాక్టివ్ సోషల్ లైఫ్ గడిపే అవకాశం ఈ మధ్యకాలంలో బాగా తగ్గిపోయిం ది.ఈ పరిస్థితుల్లో సెల్ ఫోన్ మన బెస్ట్ ఫ్రెండ్ అయిపోయింది.ఇవన్నీ కాకుం డా ఎవరు పట్టించుకోని..ఇంకో సర్వసాధారణ విషయం..రేడియేషన్ ఎఫెక్ట్.. మొబైల్ రేడియేషన్ తో పాటు..సిగ్నల్ టవర్ రేడియేషన్ ఆరోగ్యంపై తీవ్ర ప్ర భావం చూపిస్తుంది.ఒక డివైజ్ తో..మరో డివైజ్ ను



అనుసంధానించాలంటే నెట్ వర్క్ చాలా అవసరం.మొబైల్ ఫోన్ల వినియోగంలో నెట్ వర్క్ టవర్లు కూడా అంతే అవసరం.మొబైల్ ఫోన్ల నెట్ వర్క్ కోసం టెలికాం కంపెనీలు వివిధ ప్రాంతాలలో అవసరాన్ని బట్టి టవర్లను ఏర్పాటు చేస్తుంటాయి.నెట్ వర్క్బ విషయంలో రేడియేషన్ టవర్స్..మొబైల్ నుంచి వస్తుంది.వినియోగదారులు మొబైల్ నెట్ వర్క్ టవర్ రేడియేషన్ ను చెక్ చేసే అవకాశం లేదు. కానీ మొబైల్ ఫోన్లో మాత్రం రేడియేషన్ చెక్ చేసుకునే అవకాశం ఉంది.టవర్ రేడియేషన్ ప్రత్యక్షంగా ఉండకపోయినప్పటికీ శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.మొబైల్ ఫోన్ 24 గంటలపాటు అందుబాటు ఉంటే..రేడియేషన్ ప్ర భావం రెండింతలు ఉంటుంది.వివిధ రకాల కంపెనీల మొబైల్ ఫోన్లు ప్రత్యేక మైన..తరంగాలను విడుదల చేయడం కారణంగా సాధారణ జీవితానికి హా నికరంగా మారి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.మొబైల్ రేడియేషన్ కారణంగా..మానసిక కుంగుదలతో పాటు..ఎన్నో ప్రాణాంతక వ్యాధులు కూ డా వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.మొబైల్ ఫోన్ లో రే డియేషన్ చెక్ చేయాలనుకుంటే..మొబైల్ నుంచి..స్టార్ యాష్ 07 యాష్.. నెంబర్ కు డయల్ చేయాలిసీ ఉంటుంది.ఈ నెంబర్ ను డయల్ చేసిన తరు వాత మొబైల్ స్క్రీన్ పై హెడ్ బాడీకి సంబంధించిన రేడియేషన్ స్థాయిని చూపిస్తుంది. రేడియేషన్ తో ఆరోగ్య సమస్యలు..మొబైల్ రేడియేషన్ వలన బ్రెయిన్ క్యాన్సర్..కంటి సమస్యలు..ఒత్తిడి..న్యూ రో డేజెన రేటీవ్ సమస్యలు..హార్ట్ ఎటాక్..సంతాన ఉత్పత్తి..వినికిడి వంటి స మస్యలకు కారణం అవుతుంది.ఎయిమ్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్..(ఐ.సి.ఎం.ఆర్ )చేసిన ఒక అధ్యయనములో మొబైల్ రేడియేషన్ అ నేది..ఒక వ్యక్తి చెవిటి..ఇంకా నంపుసకత్వానికి కూడా కారణం అవుతుందని పేర్కొంది.స్యార్ ప్రకారం ఏదైనా స్మార్ట్ ఫోన్..ఇతర స్మార్ట్ డివైజ్ రేడియేషన్ లో కిలో గ్రాముకు1.6 వాట్స్ కు మించి ఉండకూడదని నిబంధనలున్నాయి. ఈ నియమము శరీరం నుంచి డివైజ్ 10.యం..యం..దూరానికి కూడా వర్తిస్తుంది.ఫోన్ లో మాట్లాడడం లేదా..జేబులో పెట్టుకునే మొబైల్ రేడియేషన్ పరిమితి మించి ఉన్నట్లయితే అది ఆరోగ్యానికి ప్రమాదకరంగా గుర్తించాల్సి ఉంటుంది.ఫోన్ ఎసెసన్స్ వ్యాల్యూ కిలో 1.6 వాట్స్ మించి ఉంటే వెంటనే ఆ ఫోన్



ను మార్చాల్సి ఉంటుందని..లేకపోతే ప్రాణాంతక వ్యాధులు బారిన ప డే అవకాశం ఉంటుందని వైద్యునిపుణులు చెబుతున్నారు.నివారణ ఒకటే మార్గం.. టెక్నాలజీ నిపుణుల సూచనల మేరకు ఏదైనా డివైజ్ పూర్తిగా రేడియేషన్ మి నహాయింపు ఉండదు.రేడియేషన్ ఎఫెక్ట్ కొంత మేరకే నివారించవచ్చు.మొ బైల్ ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు మాట్లాడితే మొబైల్ రేడియేషన్ పదిరెట్లు పె రిగే అవకాశం ఉంది.మొబైల్ నెట్ వర్క్ సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు..బ్యా టరీ తక్కువ ఉన్నట్లయితే వీలైనంత మొబైల్ లో మాట్లాడకపోవడమే ఉత్త మమని..నిపుణులు చెబుతున్నారు..హెడ్ ఫోన్ ఉపయోగిస్తే శరీరముపై రేడి యేషన్ ప్రభావము కొంతమేరకు తగ్గుతుందని వైద్యులు టెక్నాలజీ నిపుణు లు సూచిస్తున్నారు.మొబైల్ ఫోన్ వాడకం తగ్గిస్తేనే మేలు.డాక్టర్ భూక్యా రాములు.ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి.వీలైనంత స్మార్ట్ ఫోన్ల వాడకాన్ని తగ్గిస్తేనే మేలు..అవసరాన్ని బట్టి ఉపయో గించుకోవాలి.నిత్యం చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం మంచిది కాదు.రేడి యేషన్ ప్రభావం తీవ్రముగా ఉంటుంది.బిజీ జీవితంలో సెల్ ఫోన్ లేని ప్రజ లు ప్రస్తుతం లేరు.టవర్లు..మొబైల్ ఫోన్ల నుంచి వచ్చే రేడియేషన్ ప్రభావంతో ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# గౌడ సామాజిక వర్గాన్ని దూషించిన అబ్బయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ - మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్



**మర్రిగూడడిసెంబర్ 20 ప్రభాతవార్త:**

ఏరుకొండ అబ్బయ్య అనే వ్యక్తి గౌడ సామాజిక వర్గాన్ని అత్యంత అవమానకరంగా "లంజా కొడుకులు" అంటూ దూషిస్తూ మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన చర్య అని మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆయన వెంటనే బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫస్ట్ విడత సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి ఓటమి చెందిన ఏరుకొండ అబ్బయ్య, గౌడ సామాజిక వర్గం ఓట్లు వేయలేదని ఆరోపిస్తూ ఈ విధంగా దూషణలకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఈ మాటలు ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తితో ఫోన్ సంభాషణలో దూషిస్తూ మాట్లాడినట్లు రికార్డు అయి, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని తెలిపారు. ఈ ఘటనను నిరసిస్తూ ఈరోజు మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఏరుకొండ అబ్బయ్యపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి గౌడ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో పలువురు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఐతగోని మారయ్య గౌడ్, ఐతగోని అశోక్ గౌడ్, చెరుకు యాదగిరి గౌడ్, చెరుకు రమేష్ గౌడ్, ఐతగోని శివ గౌడ్, వీరమల్ల శివ గౌడ్, ఐతగోని అనిల్ గౌడ్, ముద్దం శ్రీను తదితరులు.పాల్గొన్నరు:

# బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి కారణమైన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

### బీఆర్ఎస్ నాయకుడు నడిమింటి శ్రీను డిమాండ్



**మర్రిగూడ డిసెంబర్ 20ప్రభాతవా**

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా నడిమింటి కలమ్మ, నడిమింటి శ్రీను పోటీ చేశారు. అయితే, బీఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపుకు సహకరించిన వ్యక్తుల కారణంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని బీఆర్ఎస్ నాయకుడు నడిమింటి శ్రీను ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బీఆర్ఎస్ పార్టీ సభ్యులమని చెప్పుకుంటూ, లోపలగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసి, డబ్బులు పంపిణీ చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమయ్యారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ముసుగులో ఉండి కాంగ్రెస్ నాయకుల్లా వ్యవహరించి తనను మోసం చేశారని అన్నారు. ఇలాంటి చర్యలు ఇదే మొదటిసారి కాదని, గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా ఇదే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమికి కారణమయ్యారని గుర్తు చేశారు. ఈ విషయం గ్రామ ప్రజలందరికీ తెలుసని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ పార్టీకి పని చేయకుండా, పార్టీకి నష్టం కలిగిస్తున్న ఇటువంటి వ్యక్తులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ పెద్దలను చేతులెత్తి నమస్కరిస్తూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: వార్డు సభ్యులు అంబళ్ల భవాని రవి, జిల్లా సరిత రాజు, సిరగోని సుమతి రవి, ఐతరాజు రమేష్, నడిమింటి రాజేశ్వరి రవి, పెంబళ్ల శేఖర్, బీఆర్ఎస్ నాయకులు గొరిగే రమేష్, నడిమింటి యాదయ్య, పూలమ్మ, కాస శంకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆటో డ్రైవర్ బి డ్డ

**వైరా రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)**

చదువుకు పేదరికం అడ్డు కాదని వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యువతి మాగంటి సుమతి నిరూపించింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ఖమ్మం జిల్లా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన మాగంటి బలరాం,సులోచన దంపతులు తండ్రి ఆటో డ్రైవర్ గా తరలి వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు.వీరికి కుమార్తె కుమారుడు ఉన్నారు.కుమార్తె మాగంటి సుమతి స్వగ్రామమైన వల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఏడు వరకు,ఎనిమిది నుంచి పది వరకు మండల పరిధిలోని పాలడుగు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసించారు.కుమార్తె సుమతి చదువు పట్ల మక్కువ చూపించడంతో తల్లిదండ్రులు కష్టపడి ఆమెను ప్రోత్సహించారు. బాసర త్రిబుల్ ఐటీలో ఇంటర్ బీటెక్ పూర్తి చేసిన సుమతి టీజీపీఎస్సీ పై మాకుసుమతి టీజీపీఎస్సీ పై మక్కువ చూపించింది. ఎటువంటి కోచింగ్ సెంటర్లకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే చదువుకుంటూ.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఉద్యోగ నియామక పరీక్షకు హాజరై రాష్ట్రస్థాయిలో 3127 వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ ఫోర్ లో 8వ ర్యాంకు, ఎస్సీ కేటగిరి లో 57వ ర్యాంక్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న విడుదల చేసిన గ్రూప్ 3 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తక్కువ వయసులో ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు స్థానికులు



పలువురు ప్రముఖులు గ్రామ సర్పంచ్ మన్నెం హనుమంతరావు,వేమూరి పుల్లారావు లు హర్షం వ్యక్తం చేశారు. చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని, తన చదువుకు అమ్మ నాన్న లే ప్రోత్సహించారని, భవిష్యత్తులో ఐఏఎస్ లక్ష్యంగా పెట్టుకున్నానని కలెక్టర్గా పలువురికి సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. తండ్రి బలరాం మాట్లాడుతూ ఇద్దరు పిల్లల్ని మనోధైర్యం కోల్పోకుండా ఉన్నత విద్య కోసం కష్టపడి చదివించానని, కుమార్తె సుమతి చిన్నతనం నుండి చదువులో మంచి ర్యాంకులు సాధించిందని ఆమె పట్టుదల చూసి ఉన్నత విద్య చదివించేందుకు సహాయం చేశామని, తన కుమార్తె కలెక్టర్గా చూడడమే తన ఆశని తెలిపారు.